సంపుటం 12 సంచిక 3

స్థాపితం 1925 రిజిస్టరు నంబరు 45

గోలకొండపత్రిక

3—1—1959 హైదరాబాద్ శనివారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

100996

గృహనిర్మాణ పథకాలకు భీమా కార్పొరేషన్ నిధులు

బెంగుళూరు, జన 2: జీవిత భీమా కార్పొరేషన్ నిధులనుండి వేటా మూడుకోట్ల రూపాయల వరకూ భారత ప్రభుత్వం వినియోగించి మధ్యతరగతి ఆదాయ వర్గం గృహనిర్మాణ పథకాలకు ఋణాలుగా ఇవ్వడానికి తాత్కాలికంగా నిర్ణయించినట్లు కేంద్రమంత్రి శ్రీ కె. సి. రెడ్డి నేడు విలేఖరుల గోష్ఠిలో చెప్పారు. మరో కోటి రూపాయలు కూడా కార్పొరేషన్ నిధులనుండి గృహనిర్మాణ సహకార సంఘాలకు గాంట్లుగా ఇవ్వడానికి వినియోగిస్తారట. డిబెంచర్ ఋణాలను సేకరించడానికి కూడా కొన్ని ప్రతిపాదనలు ఆలోచించబడుతున్నాయని శ్రీ కె. సి. రెడ్డి అన్నారు.

ప్లాట్ల గొప్ప వేలం

హైదరాబాద్ నుండి ముషీరాబాద్‌కుపోవు మెయిన్ రోడ్డుపై చిక్కడపల్లివద్ద గల ప్లాట్లను 1959 జనవరి 4 వ తేదీ ఆదివారం ఉ॥ 10-0 గం॥ వేలం జరుపబడును.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషనుచే అనుమతి పొందిన రెండు ప్లాట్లు 860 చ. గ. మరియు 505 చ. గజముల విస్తీర్ణము గలిగి వ్యాపార కేంద్రమున ఎల్క్ట్రిసిటి, నల్లా, డ్రైనేజ్ సౌకర్యములుగలిగి యున్నవి. పావులు ఇండ్ల నిర్మాణమునకు తగియున్నవి.

ఆర్. ఆర్. ఆక్షనీర్స్
గోపాలహల్ రోడ్, బేగంబజార్, హైద్రాబాద్.

రాష్ట్రానికి 32లక్షలు, కేంద్రానికి 1.3కోట్ల అధికదాయావకాశం

నాల్గుసహకారచక్కెరఫ్యాక్టరీలకు విదేశీద్రవ్య సహాయం

కేంద్రం అంగీకరించిందని ముఖ్యమంత్రి వెల్లడి

హైద్రాబాదు, జనవరి 2

చిత్తూరు, చోడవరం, అముదాలవలస, పాలకొల్లులలో స్థాపించబడే నాలుగు సహకార పంచదార ఫ్యాక్టరీలకు కావలసిన విదేశీ ద్రవ్యాన్ని అందజేయడానికి కేంద్రం అంగీకరించింది. ఈ ద్రవ్యంతో యంత్రాలు దిగుమతి చేయబడుతాయి. ఈ అవసరాలను గురించి చర్చించడానికి రాష్ట్రసహకార సంఘాల రిజిస్ట్రారు, నాలుగు ఫ్యాక్టరీలనుండి నలుగురు డైరెక్టర్లు త్వరలో ఢిల్లీ వెళ్తున్నారు.

ఈ నాలుగు సహకార పంచదార ఫ్యాక్టరీలు పని ప్రారంభిస్తే ఏడాదికి 65 వేలటన్నుల చక్కెర అదనంగా ఉత్పత్తి అవుతుంది. ఈ ఫ్యాక్టరీల స్థాపనవల్ల చెరకువండించే వారికి లాభమే కాక ఎక్సయిజు సుంకంరూపంలో కేంద్రానికి 1.3 కోట్లు, చెరకు సెస్సురూపములో రాష్ట్రానికి 32 లక్షలు ఆదాయము ఉండగలదు.

నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ యీ విషయం తెలియజేశారు.

వెల్లూరు కాల్పులు

వెల్లూరులో కొన్ని శక్తులు దురాక్రమణకై దాడిచేయాలిందిగా జనసమూహాన్ని ఉద్రిక్తపరుస్తున్న సందర్భంలో కాల్పులు జరిగినట్లు నేడు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ఉద్యమాన్ని కొందరు వెలరోజుల నుండి పాగిస్తున్నారట.

భూ సంస్కరణలు

ఇతరరకాల ఆదాయాలపైకూడా గరిష్ఠ పరిమితిని నిర్ణయించే వరకూ భూమికమతాల గరిష్ఠ పరిమితి నిర్ణయాన్ని ఆపి ఉంచనక్కరలేదని నేడు ఆయన విలేఖరుల గోష్ఠిలో అన్నారు. భూ సంస్కరణలపై ఆలిండియా కాంగ్రెసు కమిటీ అభిప్రాయాలు తెలిసిన వెంటనే రాష్ట్రప్రభుత్వం బిల్లుతో ముందంజ వేయగలదని ఆయన తెలిపారు. కానుగాని, రాష్ట్రప్రభుత్వము గాని భూ సంస్కరణలకు వ్యతిరేకులు కారని పలుపురు కాంగ్రెసు వారు ఇతరాదాయాలపై కూడా పరిమితి విధించాలని కోరుతున్న మాట నిజమేనని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వ్యవసాయాదాయ గరిష్ఠ ప్రమాణాన్ని రు. 8వేల600నుండి హెచ్చించాలనీ అమొత్తం ఏడాది అవసరాలకు ఎంత మాత్రం చాలదనీ కాను తమిళనాడు కాంగ్రెసు కమిటీ గోపిచెట్టిపాలయం సభలో మాట్లాడుతూ అన్నాడనికూడా ముఖ్యమంత్రి ప్రస్తావించారు.

జీతాలపై కూడా సీలింగ్

ప్రభుత్వోద్యోగుల జీతాలపైకూడ సీలింగ్ విధిస్తారా అని ఒక విలేఖరి ప్రశ్నించగా ముఖ్యమంత్రి అన్నిరకాల ఆదాయాలపై సీలింగ్ ఉండాలను కొంటున్నప్పుడు ఉద్యోగులపట్ల విచక్షణ చూపడం మంచిదికాదన్నారు. అధిక జీతాలు పొందుతున్న ఉద్యోగులు కొద్దిమందే ఉంటారుకాని సిద్ధాంతం ప్రకారం వారిజీతాలమీద సీలింగ్ ఉండాల్సిందే. భూములు కూడా అధికంగా ఉన్నవారు కొద్ది మందే అని ముఖ్యమంత్రి అన్నారు

కడెం ప్రాజెక్టు

కడెం ప్రాజెక్టు మరమ్మతులు వచ్చే వేర్యాకాలం లోగా పూర్తికాగలవని కాను చెప్పజాలనని నేడు శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ప్రాజెక్టు క్రిందికి 9 వేల ఎకరాలకు పంపింగ్ ద్వారా నీరు అందజేసే ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు కడెంప్రాజెక్టు మరమ్మతులనుగూర్చిన నభిప్రాయాలను నిపుణులు వెల్లడించినందున శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యర్ స్కీమును స్థిరపరచడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆయనచెప్పారు.

ఎ-ఐ-సి-సి- సెషన్‌కు నాగపూర్ వెళుతూ ముఖ్యమంత్రి కడెం ప్రాజెక్టును పరిశీలిస్తారు.

వచ్చేయేటి ప్రణాళిక

రాష్ట్ర ప్రణాళిక నాల్గో సంవత్సరం అమలుపరచడానికి కేంద్రం87 62 కోట్లు మంజూరు చేసినందున చాదాపు అన్ని పథకాలూ అమలుజరిపే అవకాశం ఉందని ముఖ్యమంత్రి అన్నారు నాగార్జునసాగర్, తుంగభద్ర ఎగువ కాలువ మున్నగు కొన్నిటికి జరిపిన కేటాయింపులు సంతృప్తికరంగా లేవు. అంతేకప్పు అన్ని పథకాలనూ ఆమోదించడం జరిగింది అని ఆయన తెలిపారు.

సిలేరు ప్రాజెక్టు కూడా ప్రణాళికలో చేర్పబడి మంజూరీ ఇవ్వబడింది.

రోటరియన్లు కూడా రైల్వే కన్వెషన్లు అడుగుతున్నారు:

నిబంధనలు సవరించాలని కేంద్రం ఆలోచన

నాగపూర్, జన 2

ప్రయాణపు కన్వెషన్‌లను దురుపయోగ పరచి రైల్వేలకు నష్టం తీసుకురాకుండా జాగ్రత్త పడేందుకు యీ ప్రయాణ కన్వెషన్‌ల నిబంధనలను సవరించాలని ప్రభుత్వం తీవ్రముగా ఆలోచిస్తున్నదని డిప్యూటీ రైల్వేల మంత్రి శ్రీ ఎస్.వి. రామస్వామి ఇక్కడ అన్నారు.

25 మంది గాని అంతకుమించిగాని ఒకట్టుగా ఏర్పడి రైల్వే కన్వెషన్‌లు పొందవీలుంది. ఈమధ్య రోటరియన్‌లు కూడా కన్వెషన్‌లు కోరారంటూ ఆయన రోటరియన్‌లవంటి ధనికులే కన్వెషన్‌లు కోరడం ప్రారంభిస్తే ఇక రైల్వేలను మూసివేసే రోజువస్తుందని అన్నారు.

ఆయన నిన్న అభయంకర్‌నగర్ వెళ్ళి అక్కడ రైలు సౌకర్యాలను పరిశీలించారు.

నరకేసరి అభయంకర్ విగ్రహావిష్కరణ

64 వ కాంగ్రెసు మహాసభల కార్యక్రమాలు ప్రారంభం

అభయంకర్ నగర్, జన 2

స్వర్గీయ "నరకేసరి" ఎల్. వి. అభయంకర్ విగ్రహాన్ని నేడు బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ ఆవిష్కరించడంతో 64 వ కాంగ్రెసు మహాసభ కార్యక్రమాలకు ప్రారంభోత్సవం జరిగినట్లయింది.

అభయంకర్ నగర్‌లో కాంగ్రెసు మహాసభలు జనవరి 6 న ప్రారంభమౌతాయి.

కాంగ్రెసు మహాసభల మైదానం మధ్యలో అభయంకర్ విగ్రహం ఏర్పాటు చేయబడింది. ఈ ఉదయం జరిగిన పతాకారోహణ, విగ్రహావిష్కరణ కార్యక్రమాల్లో కాంగ్రెసు సేవాదళ వలంటీర్లు పాల్గొన్నారు.

తరువాత శ్రీ చ్యవన్ అభయంకర్ నగర్ తంతి తపాలా కార్యాలయాన్ని సందర్శించారు.

ఖాదీ గ్రామోద్యోగ ప్రదర్శనం

శ్రీ చ్యవన్ యీ సాయింత్రం అభయంకర్ నగర్‌లో ఖాదీ గ్రామోద్యోగ ప్రదర్శనానికి కూడా ప్రారంభోత్సవం జరిపారు. ఇక్కడ వందస్టాల్స్‌లో 50 లక్షల విలువగల ఖద్దరు, ఇతర చేతివృత్తుల ఉత్పత్తులు అమ్మకానికి ఉంచారు. జాతీయార్థిక రంగంలో ఖద్దరు ప్రాధాన్యాన్ని యీనాడు అర్థిక నిపుణులే అంగీకరిస్తున్నారనీ ఖద్దరు ప్రదర్శనం, కాంగ్రెసు మహాసభ విడదీయరాని అన్నదమ్ముల వంటివనీ శ్రీ చ్యవన్ పేర్కొన్నారు.

అభయంకర్ 25 వ వర్ధంతి సందర్భంగా యీ ప్రదర్శనకు నేడు ప్రారంభోత్సవం జరిగింది. ఖాదీ కమిషన్ అధ్యక్షుడు శ్రీ వైకుంఠలాల్ మెహతా స్వాగతం చెప్పారు. ప్రదర్శనం అధ్యక్షుడు శ్రీ విఠలదాస్ జీరాజనీ 1958 లో ఖద్దరు అమ్మకం కోటి రూపాయలుంటే 1958 లో పది కోట్లు ఉందనీ 59-60 లో అమ్మకం 18 కోట్లు ఉండవచ్చుననీ మూడో ప్రణాళిక కాంతానికి యీ అమ్మకం 40 కోట్లు చేరాలని తలపోస్తున్నామనీ తెలిపారు. ప్రదర్శనద్వారం నిర్మించిన పాండే గురూజీకి శ్రీ చ్యవన్ శాలువ బహూకరించారు.

పొదుపు అలవాటు భవిష్యత్తుకు అవసరం

నిర్ణీతకాల చిన్నమొత్తపు పొదుపు స్కీముకు ప్లానింగ్ మంత్రిచే ప్రారంభోత్సవం

హైద్రాబాదు, జనవరి 2

నిర్ణీత కాలానికి ఉద్దేశిస్తూ అమలు చేయబడు పొదుపు స్కీముకు రాష్ట్రప్లానింగ్ మంత్రి శ్రీ వి-బి-రాజు నేడు ఆబిడ్ రోడ్‌లోని జనరల్ పోస్టాఫీసులో ప్రారంభోత్సవం చేశారు.

భారత ప్రభుత్వంచే అమలులోకి తేబడుచున్న ఈస్కీము కొద్ది ఆదాయపరులు ఒక గృహనిర్మాణానికో, కూతురు పెండ్లిలేక కుమారునివిద్యకో లేక ఇంకేనిమిత్తమో నిర్ణీత కాలాన్ని లక్ష్యంలో ఉంచుకొని పోస్టాఫీసులో నెలకు 5, 10, 20, 50, 100 లేక 200 మేరకు రూపాయల నిల్వ చేసుకొనవచ్చును. ఐతే ఈవిధంగా కూడబెట్టుకొనే మొత్తం రు. 12 వేలకు మించరాదు. ఈస్కీముకు సేవింగ్స్ బ్యాంకు వ్యవహారాల చూచే అన్ని పోస్టాఫీసులందు సౌకర్యం కల్పించ బడుచున్నది

అభివృద్ధికై అమలుపరచబడే ప్రణాళికా కార్యక్రమంలో ఇట్టి చిన్న మొత్తాల పొదుపుస్కీములకు ఎక్కువ ప్రాధాన్యం కలదని చిన్న మొత్తాల పొదుపు అర్హతపత్రాలు ఇట్టిస్కీముల విలువను ప్రజలకు ఎరుకపరచి వారు పొదుపుచర్యల అవలంబించేలాచేయాలని ఈసందర్భంగా మంత్రి వి బి రాజుగారు కోరారు పొదుపుఅలవాటువల్ల భవిష్యత్తును ప్రజలు ఉజ్జ్వలంగా చేసుకొనవచ్చునన్నారు

జపానులో మెట్రోకు కొలతలూ, తూనికలూ అమలు

టోకియో, జన 2

జపాన్‌లో యీవేళ మెట్రిక్ పద్ధతి కొలతలూ, తూనికలూ అమలులోకి వచ్చాయి. మామూలు గజం, పౌండు పద్ధతిని నిషేధించారు. ప్రభుత్వం ఉత్తర్వులు పొందిన వ్యవస్థలలో మాత్రమే పాతపద్ధతి అమలు తరిచే అవకాశాన్ని ఇచ్చారు ఈనిషేధాజ్ఞను ఉల్లంఘిస్తే 50 వేల ఎన్‌ల (50 డాలర్ల స్టెర్లింగ్) జుర్మానా విధించబడుతుంది.

ఉపఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ అవకాశవాద విధానం

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి విమర్శ

హైద్రాబాద్, జన 2

అత్మకూరు ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎ. సంజీవరెడ్డి చాల స్వల్ప మెజార్టీ (29 ఓట్లు)తో గెలుపొంద జాలిన పరిస్థితివట్ల ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు అసంతృప్తి వెల్లడించారు.

కమ్యూనిస్టులు ఎన్నికల్లో తమ అభ్యర్థిని నిలువబెట్టకుండా ఎవరినో అందర్ని బలపరుస్తూ ప్రచారంలో మాత్రం కాంగ్రెసును తొలగించి ప్రభుత్వానికి రాగలది కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని గొప్పలు చెప్పుతుండడాన్ని ముఖ్యమంత్రి విమర్శించారు.

కాంగ్రెసు అభ్యర్థిని ఓడించాలని మాత్రమే తలపెట్టి తన ఆదర్శాలతో ఏకీభవించని పార్టీలవారి అభ్యర్థుల్ని కూడా ఎన్నికల్లో బలపరిచే అవకాశవాద విధానాన్ని కమ్యూనిస్టు పార్టీ అవలంబిస్తే రాష్ట్ర ప్రజాజీవనాలకే భంగం కలుగదు అలా ఉంచి ఏ పక్షానికైనా సరే ఎదురుగా రకరకాల చిన్నచిన్న ముఠాలు రంగంలోకి దిగడం సంభవించే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఉప ఎన్నికల్లో కాంగ్రెసుతో పోటీ నిలువడానికి వెనుకాడుతున్న కమ్యూనిస్టు పార్టీ తన అభ్యర్థుల్ని నిలిపి తమ బలాన్ని తెలుసుకోవలనిందిగా ముఖ్యమంత్రి కోరారు.

శాంటియాగోలో క్యూబా విప్లవ ప్రభుత్వస్థాపన

మాన్యూల్ యూరూషియా అధ్యక్షుడుగా విప్లవ నాయకుడు కాస్ట్రో ప్రకటన

హవానా, జనవరి 2

క్యూబా విప్లవ నాయకుడు ఫిడెల్ కాస్ట్రో క్యూబాతాత్కాలికాధ్యక్షుడుగా మాన్యూల్ యురూషియాను, రాజధానిగా శాంటియాగోను నేడు ప్రకటించాడు. శాంటియాగో నుండి యీ ప్రకటన వెలువడింది.

విప్లవ నాయకుని ఆదేశానుసారము హవానాలో సాధారణ సమ్మె జరుగుతున్నది. విద్యార్థులు శాంతినికోరుతూ ప్రశాంతాచార ప్రదర్శనలు జరుపుతున్నారు.

హవానాలో నేడు సమ్మె జరిగి అందులో 700000మందిపాల్గొన్నారు. డా॥ ఫిడెల్ కాస్ట్రో నియమించిన అధ్యక్షుడు యూరూషియా రాకను కోరుతూ జరిగిన సమ్మెవల్ల నగరంలో పాపులు, బ్యాంకులు, వ్యాపారం, రవాణా సౌకర్యాలు అన్నీ నిలిచిపోయాయి. నగరంలో ఎక్కడా రక్తపాతం జరుగలేదు.

యురూషియా అధ్యక్షపదవి స్వీకరించేదాకా విద్యార్థుల సమ్మె కొనసాగగలదని తెలుస్తున్నది.

రెండేళ్ళక్రితం కుట్రకేసులో శిక్షింపబడిన మాజీ మిలిటరీ అధికారి కల్నల్ రామన్ జార్ క్విన్‌ను విడుదల చేసి జాయింట్ జనరల్ స్టాఫ్ చీఫ్‌గా ప్రకటించారు.

కాస్ట్రోనియమించిన అధ్యక్షుడు యూరూషియా [51] కమ్యూనిస్టు వ్యతిరేక; మాజీ జడ్జి. ఇద్దరు కొడుకులున్నారు. న్యూయార్క్‌లో ప్రవాసం అనుభవించి ఇప్పుడు విప్లవకారులకడ్డలో ఉన్నాడు.

అన్ని రంగాల్లో ప్రస్తుతాధిపత్యము కలిగిన మిలిటరీ జుంటా యుద్ధవిరమణను ప్రకటించినప్పటికీ తమ అనుచరులు అందుకు సిద్ధపడరాదని కాస్ట్రో ప్రకటించాడు కూడా.

క్యూబా అంతటా నేడు అస్థిమిత సందిగ్ధస్థితి ఏర్పడి ఉంది. బాటిస్టా పారిపోయినప్పటికీ వెంటాడితెచ్చి శిక్షిస్తామని విప్లవ వాదుల పక్షం వారంటున్నారు.

శ్రీ జి. వెంకటరెడ్డి

నంద్యాల ఉపఎన్నికకు కాంగ్రెసు అభ్యర్థి

హైద్రాబాద్, జన 2

నంద్యాల ఉప ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థిగా మాజీ శాసనసభ్యుడు శ్రీ జి. వెంకటరెడ్డిని కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సిఫారసు చేసింది.

ఫిబ్రవరి 16 న ఉపఎన్నిక జరుగుతుంది.

డా॥ రాధాకృష్ణన్

మద్రాసు, జన 2

ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ప్రత్యేక విమానంలో భువనేశ్వర్ నుండి నేడక్కడికి వచ్చారు. ఆయన వారంరోజులు ఇక్కడ ఉండి 10 వ తేదీన హైద్రాబాద్ వెళ్తారు.

మార్షల్ టిటో బర్మా పర్యటన

రంగూన్, జన 2

యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో జనవరి 8 నుండి 10 వరకూ బర్మాలో పర్యటిస్తారు. ఈ మూడు దినాలూ ఆయన రంగూన్‌లో మాత్రమే ఉంటారు.

టిటో ఇండోనేషియా పర్యటన నేడే ముగిసింది.

రాజకీయ లూటీల పార్టీగా కమ్యూనిస్టు పార్టీ

దేవరకొండ తాలూకాలో జరిగిన అకృత్యాలు

దేవరకొండ, జనవరి 2

ఈమధ్య దేవరకొండతాలూకాలో కమ్యూనిస్టులదుర్మార్గాలుక్రితిమించిపోతున్నవి. వీరి ఆగడాలు అరికట్టుట అత్యంత ప్రధాన సమస్యగా తయారైంది. ఈ తాలూకాలో కమ్యూనిస్టు పార్టీ గత ఎన్నికలలో ఓటమి తిన్న కారణంగా తమ పలుకుబడి సన్నగిల్లుతుందనే ఆవేదన హెచ్చి అనేక దురాగతాలకు పూనుకొంటున్నారని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ ఈ దిగువ వివరాలు తెలుపుచున్నది:-

1958 సెప్టెంబరులో బొగ్గులదిన్నె గ్రామం కమ్యూనిస్టులు రోకలి బండలతో ఊరేగింపు తీసి చందాలు ఇవ్వని వారికి తగిన శాస్తి జరుగుతుందని బెదిరించారు. అక్టోబరు నెలలో ఎలగొండలపల్లి గ్రామంలో కమ్యూనిస్టుసభకుదివిటీలు పట్టనందుకు చాకలివారిని చావమోదారు. చింతపల్లి, సముద్రాల గ్రామాలలో ఈ సంఘటనలు పర్లించుచూసినాదాలతో ఊరేగింపుతీశారు.

4 వ అక్టోబరు 1958 నాడు ఇందుర్తి గ్రామంలో 12 మంది కమ్యూనిస్టులు కొందరిని వెంట వేసుకొని, రాగోలలు, రోకండ్లు, గొడ్డండ్లు తీసుకొని ఎర్రజండాలు తగిలించి కేరళ ప్రభుత్వము ఇక్కడ స్థాపించబడాలి. అనే నినాదాలు చేస్తూ కిష్టారెడ్డిగారి ఇంటిముందుకు వచ్చి, మీజీతగాండ్లను ఊరేగింపుకు రానివ్వాలి, లేకుంటే దేహశుద్ధి అనే నినాదాలు ఇచ్చారు. ఆరాత్రి బహిరంగసభ జరుపడం కిష్టారెడ్డిగారి 8 వేల విలువగల ఎడ్లకొట్టం తగులబెట్టటం జరిగింది. పోలీసుకు రిపోర్టు చేయగా సాక్షంచిచ్చినవారిని చంపితీరుతామని బెదిరించారు.

18 అక్టోబరున చాకలినేరుపల్లి గ్రామంలో స్థానిక వర్తకులనుండి వెయ్యి రూపాయిలచందాఅడిగినారు. ఇవ్వనిచో కట్టివేయాలని తలంశారు. ఈ వార్త వర్తకులకు తెలిసి కొన్ని రోజులవరకు గ్రామం విడిచి పారిపోయారు తుదకుకమ్యూనిస్టులు ఇంజనుదానికి సంబంధించిన కొట్టం తగులబెట్టి తమ రాక్షస నకసిని తీర్చుకొన్నారు. తుమ్మడపల్లి గ్రామంలో నారాయణరెడ్డి గారి ఇల్లును చుట్టివేసి ఇంట్లో ఉరబడిన లుగురి అన్నదమ్ములను చితుకకొట్టినారు.

కమ్యూనిస్టుల చర్యల ఆధారంగా దొంగతనాలకు అలవాటు పడినవారు స్వతంత్రంగా, అటు కమ్యూనిస్టు పార్టీలోచేరి రాజకీయ లూటీలు చేస్తున్నారు.

ప్రభుత్వాన్ని ఎదుర్కొనేందుకు ఐక్య ఫ్రంట్ నిర్మాణం

నివేదికలో రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి ప్రతిపాదన

ఖమ్మం, జన 2

భూసంస్కరణలు, ఆహార సమస్య, ఇతర ప్రజా సమస్యలపట్ల అభివృద్ధి నిరోధక విధానంతో దమన చర్యలకు పూనుకొంటున్న ప్రభుత్వాన్ని ఎదుర్కొడానికి అన్ని వామపక్షాలు, ప్రజాస్వామ్య పక్షాలు, వ్యక్తులతో ఐక్య ఫ్రంట్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటి కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు తన నివేదికలో పేర్కొన్నారు

కుల మత ప్రాంతీయ తత్వాలను పోనాడాలనీ, పంచాయతులుసహకార సంస్థల్లోకి పనికి వచ్చేట్లు పార్టీవారికి శిక్షణ నివ్వాలనీ ప్రతి జిల్లాకు సాంస్కృతిక దళం ఏర్పరచాలనీ పార్టి నిధికి ఐదు లక్షలు పోగుచెయ్యాలనీ నివేదికలో ఉంది.

ఖమ్మంలో జరుగుతున్న రాష్ట్ర కమ్యూనిస్టు కమిటి 8 వ సమావేశానికి 250 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు.

ఆ నివేదికలోని ఇతరాంశాలు ఇవి: 170 శాఖా కార్యాల్లో 3600 గ్రామాల్లో ప్రాంచి యూనిట్లున్నాయి; 40 వేల మంది సభ్యత్వం ఉంది. 1500 పంచాయత్‌లకు కమ్యూనిస్టులు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు- 1958 జూన్ విజ్ఞప్తివల్ల ఐదు లక్షలకు బాల్గు లక్షలు పార్టీ నిధిగా వసూలైంది- కాంగ్రెసు పార్టీవలె కమ్యూనిస్టు పార్టీ ముఠా విభేదాలతో కూడుకొనిలేదు-

నగరంలో పబ్లిక్ థియేటర్ ఆవశ్యకత

రాష్ట్ర సంగీతనృత్య నాటకోత్సవాలకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

హైద్రాబాద్, జనవరి 2

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం సంఘం, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ, భారతీయ నాట్య సంఘాల సంయుక్తాధ్వర్యాన నేటినుండి ఫిబ్రవరి 7 వరకు ఎగ్జిబిషన్ థియేటర్‌లో నిర్వహింపబడే సాంస్కృతిక ప్రదర్శనలకు సంగీత నృత్యనాటకోత్సవాలకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి యీ సాయంత్రం ప్రారంభోత్సవం జరిపారు.

ఆంధ్ర ప్రదేశ్ నాట్య సంఘాధ్యక్షుడు డా॥ ఎం- చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు.

ఐదువారాలు నడిచే ఈ ఉత్సవాల సందర్భంగా బొంబాయి, మద్రాసులో నుండి పేరుగన్న కళాకారుల ప్రదర్శనలు నృత్యాలు, నాటకాలు ఏర్పాటయ్యాయి.

వివిధరకాల రంగస్థల ప్రదర్శనలను చవిచూపించడానికి క్రమబద్ధమయిన రంగస్థల ఉద్యమాన్ని నిర్మాణం చేయడమూ, యీ ఉత్సవాల ఆశయంగా డా॥ చెన్నారెడ్డి చెప్పారు. ఉత్సవాల్ని ప్రారంభిస్తూ శ్రీ సంజీవరెడ్డి హైదరాబాదులో పబ్లిక్ థియేటర్ ఆవశ్యకతను పేర్కొని ఇందుకు ప్రభుత్వకృషి చాలదనీ ప్రజా సహకారం అవసరమనీ తెలిపారు.

తీండిగింజల్లో ప్రభుత్వ వ్యాపార నిర్వహణకై సత్వర చర్యలు

-పి. సి. సి. అభ్యర్థన

మచిలీపట్నం, జన 2

వ్యవసాయవస్తువులు ఆహారధాన్యాల ధరలు ఒక స్థిర రూపంలో ఉండకపోవడం వల్లనే జాతీయార్థిక స్థితిగతులు అస్తవ్యస్తమవుతున్నాయి. అందుకని రైతు కూలీ, కొనుగోలుదారుకూ గిట్టుబాటయిన ధర, సరసధర లభించేట్లు ఆహారధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించాలనుకొంది. ఈ అత్యవసర ప్రధానాంశాన్ని గురించి సత్వరమే నిర్దిష్టచర్యలు గైకొనాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకమిటీ తీర్మానించింది.

పి-సి-సి- అధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డి అధ్యక్షతన ఇక్కడ డిసెంబర్ 31 న జరిగిన పి-సి-సి- సమావేశానికి 800 మందికి 110మంది హాజరైనారు-

వ్యవసాయేతర రంగాలలోని ఆదాయాల వ్యత్యాసాన్ని తొలగించాలనీ సాంఘిక న్యాయం కల్పించడములో తారతమ్యాలుండవు కావున గ్రామీణ పట్టణరంగా లనేతారతమ్యంలేకుండా జాతీయార్థిక విభావం అమలు జరుపాలని ప్రదేశ్ కమిటీ భావించింది. భూ సంస్కరణల ద్వారా అధికోత్పత్తిని, సాంఘిక న్యాయాన్ని సాధించడానికి వ్యవసాయోత్పత్తికి సంబంధించి గ్రామస్థాయిలోని వ్యవస్థలో మార్పులు తేవాలని కూడా పేర్కొనబడింది. పంచాయతులు-సహకార సంఘాల బాధ్యతలు యీ సందర్భంలో గురుతరమైన పని తెలుపబడింది. భూసంస్కరణలు అమలు జరిపి సందిగ్ధ పరిస్థితిని తొలగించాలని కూడా అభ్యర్థించబడింది.

ఆంధ్రా-తెలంగాణ ప్రాంతాలవారికి తీసికరణను కోరుతూ మరో తీర్మానము చేయబడింది. స్వార్థపరులు కొందరు ప్రాంతీయ విభేదాలు రెచ్చగొడుతున్నారనీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సాధించడానికి శ్రద్ధ వహిస్తూ అవసరమయిన ఆర్థిక సేటాయింపులు జరిపి అవసరమైతే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిమిత్తం ప్రణాళికలో మార్పులు చేయడమైనా జరుపవచ్చునని ప్రదేశు కాంగ్రెస్ కమిటీ భావించింది. తెలంగాణలో సత్వరాభివృద్ధి సాధించాలని కోరింది- కాంగ్రెసులో ముఠాతత్వాలవల్ల దేశ శ్రేయస్సుకు పని చేయజాలము

కావున ఈవిభేదాలకు స్వస్తిచెప్పాలని కోరుతూ కూడా తీర్మానించబడింది.

ప్రజాస్వామ్య వికేంద్రీకరణకై పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తుల ఏర్పాటునకై శాసనసభలో బిల్లుప్రవేశపెట్టినందుకు అభినందిస్తూ తీర్మానించారు. మండల కమిటీలక్రమిపట్ల సంతృప్తి వెల్లడించబడింది. సమాజాభివృద్ధి ఉద్యమాన్ని గూర్చిన తీర్మానంలో సామ్యవాదరీతి వ్యవస్థనిర్మాణాన్ని ఎప్పుడు దృష్టిలో ఉంచుకొని ప్రగమించాలని కోరబడింది.

మొత్తం ఆరుతీర్మానాలను ప్రదేశ్ కమిటీ ఆమోదించింది.

ప్రదేశ్ ఎన్నికల కమిటీ మున్నగునవి

ఇక్కడ జరిగిన పి-సి-సి- పర్యవేక్షణ సమావేశంలో ప్రదేశ్ రిటర్నింగ్ అధికారిగా శ్రీరామచంద్రారెడ్డి తిరిగి ఎన్నికయ్యారు ప్రదేశ్ ఎన్నికల కమిటీకి శ్రీ నీలం సంజీవరెడ్డి, పి. రంగారెడ్డి, డా॥ జి. గోపాలరెడ్డి, డి. సంజీవయ్య, వి. వి. రాజు, కె.వి- వరసింగరావు, ఎన్. నరోత్తమరెడ్డి, వి- సత్యనారాయణ, ఎం- పల్నాటిరాజు ఎన్నుకోబడ్డారు-

ప్రదేశ్ సెక్రటరీలుగా డి-సంజీవయ్య [అధ్యక్షుడు]. ఆర్-అప్పారావు, డా॥ ఎం- రంగయ్య, కె- సీతయ్యగుప్త, ఎన్-రామచంద్రారెడ్డి, ఎం-నాథముని రెడ్డి, ఎన్- యతిరాజారావు ఎన్నికయ్యారు- ప్రదేశ్ వలంటీర్ బోర్డుకు పి- వెంకట్రావు, కె.టైటస్ సింగ్, ఎం- సోమయాజులు పాగవుల్లా రెడ్డి, హామీద్, సత్యనారాయణ, శాంతాబాయిఎన్నుకోబడ్డారు-

సికింద్రాబాదు యువజన గ్రంథాలయం

సికింద్రాబాదు, జనవరి 2

శ్రీ బూర్గులవారేవు శ్రేష్ఠి గారి హాలునందు యువజన గ్రంథాలయ తొమ్మిదవ వార్షికోత్సవము 4వతేది ఆదివారం సాయంత్రం 5 గంటలకు శ్రీ గోరాశాస్త్రి అధ్యక్షతన జరుగును. కార్యక్రమ వివరాలు ఇవి: ప్రార్థన, వార్షిక నివేదిక, కావ్యగానము, అధ్యక్షోపన్యాసము, కార్యదర్శి అభినందనములు

పాకిస్తాన్‌కు అదనంగా రు. 35 కోట్లు

ఇన్‌కమ్‌టాక్సుపద్దుపై ఈఏడురాగలఅవకాశం

కరాచి, జనవరి 2

దాదాపు 95 వేలమంది వందకోట్ల రూపాయలవరకు తమ రహస్య ఆదాయాన్ని వెల్లడి చేశారు. పాకిస్తాన్‌లో ఈవెల్లడిచేయబడిన ఆదాయంపై ఇన్‌కమ్‌టాక్సు తగ్గింపు రేట్లలో చెల్లించుటకు మార్షల్‌లా అవకాశాన్ని కలిపిస్తున్నది. వీరిపై పాక్ ప్రభుత్వానికి రు 95 కోట్ల ఆదాయం ఉండగలదని అధికారవర్గాల అంచనా.

పాకిస్తాన్ ప్రభుత్వం ఇంకా తమ రహస్య ఆదాయాన్ని వెల్లడించుటకు ప్రజలకు మరో పక్షంరోజుల అవకాశాన్ని ఇచ్చినది.

దంతవైద్యంపై గ్రంథ ఆవిష్కరణ

శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఎం. ఎల్. ఏ. గారిచే

తెనాలి, జన 2

డా॥ టి. కృష్ణారావుగారిచే రచించబడిన అనుభవ దంతవైద్య సారాంశము అను గ్రంథము 21-12-58 ఆదివారం సా॥ 4 గం. శ్రీ డాక్టర్‌గారి స్వతంత్ర వైద్యశాల ఆవరణలో ఆవిష్కరించబడినది. సభలో శ్రీ వెంకట్రామయ్యగారివిధముగా మాట్లాడిరి. ఈలాటి గ్రంథము తెలుగులో ఇంతవరకు ఎవరును వ్రాయలేదు. తేలికభాషలో జన సామాన్యానికి అర్థమగు రీతిగా చక్కని శైలిలో డా॥ కృష్ణారావుగారు ఈ గ్రంథమునరచించిరి. వీరు చాల చిన్న వయస్సులో ఈలాంటి సాహస కార్యముచేసి మంచి అనుభవముతో ఈగ్రంథ రచనకుపూనుకొనుట గొప్పసంగతి. వీరు సరియైన చిత్రపటములతో ఈ గ్రంథమునరచించిరి. దీనిని ప్రతి పంచాయతీ మునిసిపల్ జిల్లాబోర్డుల సహితముగ గవర్నమెంటు ఆస్పత్రి లైబ్రరీలలోను మరియు డాక్టరు వృత్తిలోనుండు ప్రతివారును చదివి మంచి అనుభవము సంపాదించవలయుననియు అన్ని లైబ్రరీలలోను పెట్టుటవలన ప్రజలకు మేలును గ్రంథకర్తకు ప్రోత్సాహమును కలుగునని అప్పుడువారు మరియొక మంచిగ్రంథమును వ్రాయుదురని చెప్పిరి సభకు అభినవ సహదేవ శ్రీ డా॥ యేజెళ్ల శ్రీరాములు సోదరిగారు అధ్యక్షత వహించిరి. అధ్యక్షులవారివిధముగా చెప్పిరి.

ఈలాటి కొత్తరకము పుస్తకమును ఇంతవరకు ఎవరును వ్రాయలేదు దీనిలో మంచి సలహాలువ్రాసి ప్రతివారు స్వంతముగా వైద్యము చేసుకొనుటకు వీలగునట్లు గ్రంథకర్త ప్రజలకు మంచి సేవచేసి యున్నారు. ఈ పుస్తకమునకు డా॥ శ్రీని. వాగేశ్వరరావుగారు (వాసన్ సర్జన్ జనరల్ హాస్పిటల్ గుంటూరు, డా॥ వెంపటిసూర్యనారాయణగారు తెనాలి డా॥ కె-వి సీతారామయ్యగారు విజయవాడ డా॥ ఎం. రామానుజరావుగారు గుంటూరు డా॥ ఏపెచ్ సత్యనారాయణరావు డా॥ కె-వి జగన్నాథరావుగార్లలాంటిమహనీయులు పరిచయములు వ్రాయుట వీరిప్రత్యేకతనుబుజువు చేయుచున్నది. మరియు ఈ పుస్తకములో బొమ్మలు కూడ వుండుటచే దీని విలువ మరీ ఎక్కువని వక్కాణించిరి. తరువాత డా॥ చంద్రమౌళి సత్యనారాయణరావు జి. వెంకటప్పయ్యశాస్త్రిగారలు మాట్లాడిరి. శ్రీ ప్రతాప వేంకటేశ్వర కవిగారు పంచరత్నములు చదివిరి. పిదప డా॥ కృష్ణారావుగారుప్రజలలో 100కి 95 మంది పంటివ్యాధిచే బాధపడుచున్నారనియు అట్టివారిని మనసులో పెట్టుకొని ఈపుస్తకమును వ్రాయవలయునని కుతూహలముతో వ్రాసినాను. దీనికి మీరంతా ప్రోత్సాహమిచ్చితోడ్పడుదనిమనవిచేసిరి. పరిచయ వాక్యములు వ్రాసిన పెద్దలకు వచ్చిన ప్రముఖులకు హృదయ పూర్వక వందనములర్పించిరి. సభకు పట్టణములోని ప్రముఖ డాక్టర్లు పెద్దలు అనేక మంది విచ్చేసిరి. సభానంతరము తేనీటివిందు జరిగినది. (స్వ-వి)

నెల్లూరు కాల్పుల సందర్భంగా 24 గురిపై ఛార్జిషీటు దాఖల్

నెల్లూరు, జనవరి 2

మొన్న పోలీస్ కాల్పులకు దారితీసిన ప్రదర్శనల సందర్భంగా అరెస్టు చేయబడిన 24 గురిపై కేసు నమోదు చేయబడినది. ఇందు 23 గురు నెల్లూరు అడిషనల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేటు ముందు హాజరు పెట్టబడినారు. వీరికి బెయిలు మంజూరు చేయబడినది. తుమధ్య ఆసెంబ్లీకి అభ్యర్థులు నుండి జరిగిన ఉపఎన్నికలలో ఓటు మీ పొందిన స్వతంత్ర అభ్యర్థి డాక్టర్ పి. వి. రామచంద్రారెడ్డి పోలీస్ కస్టడి నుండి తప్పించుకొన్నారని చెప్పబడుచున్నది. నెల్లూరు పట్టణంలో ప్రశాంతత నెలకొన్నది. పోలీసులు పట్టణంలోనే అన్నివీధులలో కాపలా కాస్తున్నారు. [పి. టి ఐ.]

ప్రైవేటురాత్రి నేటిరాత్రి
సంగీతా వారి
ఇంటి గుట్టు
తా॥ సావిత్రి, ఎన్.టి.రామారావు
రేంగి, గుమ్మడి, రాజసులోచన.
అమర్ - చిల్కలగూడ.
నేడు 3 ఆటలు:-
2-45, 6-0, 9-30 గం॥
సుందర్ - ఖమ్మం.
నాగేశ్వర్ - కొత్తగూడెం.
రాధాకృష్ణ- మహబూబ్‌నగర్.
జి. ఆర్. టాకీస్- వాన్మకొండ.
భ్రమియా విడుదల.
(Trupix)

విళంబి సం॥ మార్గశిర బ॥ నవమి
రా 1-28 చిత్త రా 12-7
ఉ వ 9-0 మొ॥ 10-31 వరకు
(శాలివాహన శకము: 18-10-1880)
1959 జనవరి 3 శనివారము.

పిల్లలు

"పిల్లలు పూర్ణులు; అపూర్ణులు కారు. వారిని గౌరవించాలి. నిర్భయులుగా తయారు చేయాలి. అపుడే దేశం ముందంజ వేయగలదు. ఇది "మన మందరము పరిపూర్ణులము" అని తెలియ జెప్పినపుడే సిద్ధించ గలదు."

... వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్. నెం. 3280
1959 జనవరి 3
శనివారము

చారిత్రక పత్రాలు

డిసెంబరు తుదివారమున అనేక అఖిలభారత సమావేశాలు జరుపుట ఒకసాంప్రదాయమైనది. అందుకు అనుగుణముగా గడచిన వారము మనదేశములో అనేక అఖిలభారత సమావేశాలు వివిధ నగరాలలో జరిగినవి. వీని వివరాలు పత్రికలలో ప్రకటితమైనవి. ఇందులో రెండు సమావేశాలకు చారిత్రక ప్రాధాన్యము కలదు. ఒకటి అఖిలభారత చారిత్రక సమావేశము. రెండవది అఖిల భారత చారిత్రక పత్రాల సమావేశము. మొదటిదానిలో చరిత్ర రచన అవశ్యకత ఉద్ఘాటింప బడినది. రెండవదానిలో యీచరిత్ర రచనకు అవసరమైన పత్రాల సేకరణ ప్రాధాన్యము ఉద్ఘాటింప బడినది.

భారతదేశ చరిత్ర రచన ప్రామాణికముగా జరుగవలెననుసత్యము నిర్వివాదాస్పద మైనది. ఈమార్గమునకొన్ని ప్రయత్నాలు జరిగినవి. అయినప్పటికిని, యీ నాటివరకు మనదేశానికి ఒక సమగ్రమైన ప్రామాణిక చరిత్రరచన జరుగలేదని చెప్పినచో ఉలికిపడవలసిన అవసరములేదు. మనదేశ చరిత్రలో ఇంకను ఎన్నియో విషయాలు అజ్ఞాతముగానున్నవి. కొన్ని శతాబ్దాలకు సంబంధించిన వివరాలు మనకు యీనాటి వరకును లభ్యము కానేలేదు. చరిత్రకు కావలసిన సామగ్రిపూర్తిగా సంపాదించుటజరుగనేలేదు. అందుచేత మొట్టమొదలు యీ సామగ్రిని సంపాదించవలసిన అవశ్యకత కలదు. అటువంటి కృషికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు తగిన ప్రోత్సాహమును సహకారమును యీయవలసియుండును.

మన దేశచరిత్ర యే ప్రాతిపదికమీద రచించవలెనను ప్రశ్నను కొందరు వేయుచున్నారు. ఈ ప్రశ్నకు సమాధానము చెప్పుటలో యెటువంటి కష్టములేదు. చరిత్రకు సత్యము ప్రధాన ప్రాతిపదిక. సత్యమును తలక్రిందు చేయు ప్రయత్నాలు చరిత్రకారులు చేయరాదు. మన దేశచరిత్రనువ్రాసిన విదేశీయులు తమ అభిప్రాయాలకుఅనుగుణముగా చరిత్రరచనగావించినారు. కాని సత్యమునుఅన్వేషించుటకుతగిన కృషి గావించలేదు. అందుచేత సరియైన చరిత్రరచన చేయవలసిన అవసరము యీ నాడు ఎంతయో కలదు. ఒక్కసారి మన భారతీయ భాషలలోని వాఙ్మయమును పరిశీలించినప్పుడు, దేశచరిత్రకు ప్రధాన ప్రాతిపదిక యేమిటో మనకు స్పష్టమగుచున్నది. భారతజాతీయతయే ఆప్రధానప్రాతిపదిక. భారతీయులు యేభాషమాట్లాడినప్పటికిని, యే ప్రాంతమున నివసించినప్పటికిని; హిమాలయ వింధ్యాది పర్వతాలను, గోదావరీ గంగా, యమునాది నదులను, రామాయణ మహాభారతాది పురాణాలను, వేదవిద్యలను, జ్యోతిషము, ఆయుర్వేదము మొదలైన విజ్ఞానమును తమసమష్టి స్వముగా భావించుకొని అభ్యసించి, అభివృద్ధిగావించి యున్నారు. ఇందుకు నిదర్శనాలు అసంఖ్యాకముగా భారతీయ భాషా వాఙ్మయములన్నింటియందును కనుపించుచున్నవి. ఈ భావనయే భారత జాతీయతకు ముఖ్య ప్రాతిపదిక. అందు చేత యీ దృక్పథముతో ఆసేతుహిమాచలపర్యంతమైన భారతదేశము ఏక ఖండమను దృష్టితో భారత దేశ ఐక్యతకు అనుగుణముగా యీనాడు చరిత్రరచన జరిగి, భావితరములకు బోధించ బడవలసియున్నది.

అఖిలభారత చారిత్రక పత్రాల సమావేశములో, భారత విద్యామంత్రి డాక్టర్ శ్రీ మౌలి ప్రసంగించుచు,యీ పత్రాలను సేకరించవలసిన అవశ్యకతను ఉద్ఘాటించినారు. చరిత్రకు కావలసిన సామగ్రిలో యీ పత్రాలు ఒక భాగము మాత్రమే. అందు చేత యీ పత్రాలతోపాటు చారిత్రక ప్రాధాన్యముగల ఇతర సామగ్రినికూడ సేకరించవలసియున్నది. చారిత్రక ప్రాధాన్యముగలపత్రాలుదేశములోని వివిధ ప్రాంతాలలో వివిధ భాషలలో అనేకవ్యక్తుల వద్దనున్నవి. వానిని కష్టపడి, ఓపికతో సేకరించవలసియుండును.

ఇండియాకు బ్రిటన్ ఋణం

285 లక్షల స్టెర్లింగ్‌ల మేరకు

లండన్, జనవరి 2

1949 సంవత్సరపు ఎగుమతి గ్యారంటీల చట్టముక్రింద బ్రిటన్ భారతదేశానికి 285 లక్షల స్టెర్లింగ్‌ల పరపతి సౌకర్యాన్ని ఇచ్చుటకు అంగీకరించినది లండన్‌లో ఇండియా బ్రిటన్‌ల ప్రతినిధుల మధ్య ఈసందర్భంగా ఒప్పందంపై సంతకాలుజరిగాయి.

అన్నం అడిగిన వారిపై పోలీసు కాల్పులు

నెల్లూరు సంఘటనపై బహిరంగ న్యాయవిచారణను జరిపించాలని

రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ

ఖమ్మం, జన 2

ఖమ్మంలో సమావేశమవుతున్న ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ 8వ మహాసభ గత నెల 31వ తేదీన చౌకధాన్యపు దుకాణాల తెరవాలనికోరే ప్రజా సమూహంపై పోలీసులు కాల్పులు సాగించడాన్ని విమర్శించినది. ఈ కాల్పులగూర్చి బహిరంగ న్యాయవిచారణను జరుపాలని కోరినది. ప్రభుత్వం ఆహార సమస్యను పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకొనుటకు మారుగా ప్రజలపై లాఠీ ఛార్జీని జరుపడం ఏమంత న్యాయంగా లేదని తాను ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నది. పోలీసులు ప్రజలపై బాష్పవాయు ప్రయోగాన్ని చేయడమే కాక కాల్పులుగూడా జరిపారు ఇది అమానుషం. రాష్ట్రంలోని ప్రజాస్వామ్య శక్తులన్నీ ఈ చర్యను ఖండించాలని కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థించినది.

ఆంగ్లో-ఈజిప్షియన్ ఆర్థిక సంప్రదింపులు

ప్రపంచ బ్యాంకు అధ్యక్షునిచే ప్రారంభం

కైరో, జనవరి 2

ఆంగ్లో-ఈజిప్షియన్ ఆర్థిక ప్రతిష్ఠంభనపై మధ్యవర్తిత్వాన్ని నెరపుటకు ఇక్కడికి వచ్చిన ప్రపంచ బ్యాంకు అధ్యక్షులు మిస్టర్ బ్లాక్ ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రతినిధులతో తమ సంప్రదింపులు ప్రారంభించారు. వీరు చాలా రెండుగంటలు ఐక్య అరబ్ రిపబ్లిక్ ఆర్థికమంత్రితో మాట్లాడినారు. ఇక అధ్యక్షులు నాసర్‌ను విదేశాంగ మంత్రి మహ్మద్ ఫౌజిని కలువనున్నారు.

మగ్సి జాగిర్దార్

బెయిలుపై విడుదల

క్వెట్టా, జనవరి 2

కలాత్ జిల్లాలోని జాగీర్ మగ్సి అధిపతి సర్దార్ మహబూబ్ అలిఖాన్ నిన్న రు. 5 లక్షల బెయిలు మరియు ఇంతమొత్తపు స్వంత సెక్యూరిటీపై విడుదల చేయబడినాడు.

ఈతని కొడుకు విడుదలకై పెట్టుకొన్న బెయిలు ధరఖాస్తు నిరాకరింపబడినది.

క్యూబారాజధానిహవానాలో దోపిడులు, అశాంతి

నూతన అధ్యక్షుడు పెడ్రోచే ప్రధానిగా రుబియో నియామకం

హవానా, జన 2

క్యూబా అధ్యక్షుడు బాటిస్టా పతనమైన తర్వాత విప్లవాన్ని లేవదీసిన వారి ఉత్సాహం పెరిగిపోయినది. ఈ సందర్భంగా లేవదీయబడిన ప్రదర్శనలు హవానాను దోపిడి, దొమ్మీ, గృహదహనాలతో నింపివేశాయి.

బాటిస్టా స్వదేశంనుండి పరారి అయినాడన్న వార్త వ్యాపించగానే ప్రజలు దుకాణాలపై విరుచుకపడి దోపిడీని ప్రారంభించారు. తిరుగుబాటు నాయకుడు డా॥ఫిడెల్ కాస్ట్రో ప్రజలు ప్రశాంతంగా ఉండాలనిదోపిడి చర్యలకు దిగరాదని విజ్ఞప్తి చేశారు. తిరుగుబాటు చేసిన సైన్యాలు ఇప్పుడు హవానానగరం వైపు శాంతి స్థాపన కొరకు వస్తున్నాయని తాజావార్త.

సెనార్ పెడ్రో తాత్కాలిక అధ్యక్షుడుగా అధికారాన్ని స్వీకరించిన వెనువెంటనే డాక్టర్ గెస్టాన్ కుర్వో రుబియోను ప్రధానిగా నియమించాడు. క్యుబాలో శాంతి భద్రతల పునఃస్థాపనకై తాను ప్రభుత్వాన్ని ఏర్పరస్తున్నటుల ఈతను ప్రకటించాడు. కాస్ట్రో తిరుగుబాటుదారులతో శాంతి సంప్రదింపుల సాగించుటకు ముగ్గురు సభ్యులతో ఒక మిటి ఏర్పరచబడినది. ఈ కమిటీ సభ్యులు పూర్వ ఉపాధ్యక్షుడు రావుల్ డి కార్డివాస్, జోస్ కాటినా, బికార్డో మూనెజ్ పార్టండో.

క్యుబాను అంతర్యుద్ధ పరిస్థితిలో వదలివెళ్ళిన జనరల్ ఫుల్‌జెన్సియో బాటిస్టా డొమినికన్ రిపబ్లిక్ రాజధాని కుడాడ్ ట్రుజ్లు కు వెళ్ళాడని తెలుస్తున్నది.

రాష్ట్రంలో వ్యభిచార నిర్మూలన

హైదరాబాదు, జనవరి 2

మహిళలు మరియు బాలికలలో వ్యభిచారాన్ని నిర్మూలించుటకు గాను ఈచట్టం యొక్క క్లాజు [సి] సెక్షన్ రెండును అనుసరించి హైదరాబాద్ సికింద్రాబాద్ నగరాలలోని సిటీమెజిస్ట్రేట్లు, విజయవాడ నెల్లూరు సికింద్రాబాద్‌లలోని బాల నేరస్తుల మెజిస్ట్రేట్లు మరియు రాష్ట్రంలోని మున్సిఫ్‌లు, మున్సిఫ్ మెజిస్ట్రేట్లకు ఈ చట్టం క్రింద అధికారాన్ని సంక్రమింపచేస్తూ గవర్నర్ ఉత్తర్వులిచ్చారు.

రాష్ట్ర ఏకమిటి సిఫారసులపై అసంతృప్తి

కేంద్ర ప్రభుత్వ ఆదేశాన్ని అనుసరించి కామన్ గ్రెడేషన్ లిస్టుల తయారీకి అభ్యర్థన

హైదరాబాద్, జనవరి 2

ఏకమిటి సిఫారసులపై హైదరాబాదు ఎన్.జి.ఓ.ల కేంద్ర సంఘ స్థాయిసమితి తీవ్ర అసంతృప్తిని ప్రదర్శించినది.

ఈ సిఫారసులు రాష్ట్రపు ఎన్-జి-ఓ-లు ప్రధానంగా తెలంగాణా ప్రాంత ఎన్-జి-ఓ-లకు ఎట్టిమేలును చేకూర్చకపోగా నష్టకారిగా ఉన్నవని ఒక తీర్మానంద్వారా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసినది.

వేతనములందు తగు మాత్రపు హెచ్చింపు చేయకనే పనిగంటల హెచ్చింపుకు ఈ స్థాయిసమితి ఆదేశమును తెలిపినది.

రాష్ట్రప్రభుత్వం వివిధశాఖల అధిపతులు మరియు కార్యదర్శులకు, భారతప్రభుత్వం సూచించిన సూత్రాల ప్రాతిపదికపై కామన్ గ్రెడేషన్ లిస్టుల తయారు చేయుటకు ఆదేశించాలని, ఎస్-ఆర్-సి- చట్టాన్ని అనుసరించి 1956 నవంబర్ 1 వరకు నిర్ధరించేయబడిన అలాంటి సర్వీస్ లిస్టులబట్టి ఉద్యోగుల ప్రతిపత్తిని నిర్ణయించాలని కోరినది ఈస్థాయిసమితి.

గ్రెడేషన్ లిస్టుల తయారిలో వచ్చిన వివిధ మినాయతుల ఈ సమితి పరిశీలించినది. అన్నిశాఖలలో పదవుల ఏకీకరణ గూర్చి ఏర్పరచబడిన వివిధ కమిటీలు చేసిన సిఫారసుల ప్రభుత్వం వెల్లడి చేయాలని కోరినది.

అరబ్ రిపబ్లికులో కమ్యూనిస్టుల ఏరివేత

ఇప్పటివరకు ఒక్క కైరోలోనే 68 మంది అరెస్టు

కైరో, జనవరి 2

ఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారిని గాలించే కార్యక్రమంలో గత 24 గంటలలో దాదాపు 100 మంది కమ్యూనిస్టులు ఇక్కడ అరెస్టుచేయబడినారు.

కమ్యూనిస్టు ప్రచారాన్ని చేస్తున్నందుకు పెద్దప్రింటింగ్ ప్రెస్ మూడుప్రచురణాలయాల ప్రభుత్వం మూయించివేసినది. ఇప్పటివరకు ఒక్క కైరోలోనే 68 మంది అరెస్టు చేయబడినారు. ఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రభుత్వంచే ప్రారంభింపబడిన కమ్యూనిస్టులగాలించి వేత కార్యక్రమం ఈజిప్టు సిరియా ఉభయ ప్రాంతాలలో కొనసాగగలదని అధికార వర్గాలు సూచిస్తున్నాయి.

కాశీలో రైలింజన్ల విడిభాగాల ఫ్యాక్టరీ స్థాపన

యంత్ర పరికరాల సేకరణ కృషి ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 2

బెనారస్‌కు దేరువలోనిమాండ్యుడి హువద్ద రైలింజన్ల విడిభాగాలఫ్యాక్టరీ నిర్మాణం అనుకున్న కార్యక్రమం ప్రకారం సాగుతోంది. దీనికి మొత్తం 4.8 కోట్ల రూపాయలు ఖర్చు కాగలవని అంచనా. ఈమొత్తంలో సుమారు మూడవవంతు యంత్ర పరికరాలు ఖరీదు చేయడానికి వినియోగిస్తారు. ఈ ఫ్యాక్టరీ కవసరమైన యంత్ర పరికరాలలో సగందాకా సేకరించడానికి చర్యలు తీసుకున్నారు

సాంకేతిక శిక్షణ పాఠశాల, బేసిక్ శిక్షణ కర్మాగారం, ఉమేజువారీ శిక్షణ పొందేవారికి హాస్టలుల నిర్మాణం పూర్తవుతోంది. తొలి జట్టు అభ్యర్థుల శిక్షణ త్వరలో ప్రారంభం కాగలదు.

బాడుగేజి, మీటరుగేజి రైలింజన్ల విడిభాగాలు మాత్రమే ఈఫ్యాక్టరీలో తయారవుతాయి. రైలుపెట్టెలు, వేగనుల విడిభాగాలను తయారు చేయడానికి, యంత్రపు పనిముట్లను బాగు చేయడానికి ప్రత్యేకశాఖలనుఏర్పాటు చేయడానికి తలపెట్టారు.

కీ॥ శే॥ భాస్కరయ్యగారి కుటుంబనిధి సమర్పణ

హనుమకొండ, డిసెం 31

పాలవంచ తాలూకా టిచర్సు యూనియన్ ఆధ్వర్యమున వసూలు చేసిన భాస్కరయ్యగారి కుటుంబనిధి 860 రూపాయిలు కొత్తగూడెం ఉపాధ్యాయుడు శ్రీ నిడుమోలు సుబ్బారావుగారు శ్రీ టి-హయగ్రీవాచారి ఎం-ఎల్-ఏ-గారి ద్వారా వారి సతీమణి టి- అనందాదేవిగారికి వారి స్వగృహము వరంగల్ నందు అందజేసిరి.

ఉప్పు వ్యవహారాల కేంద్రబోర్డు స్థాపన

స్వయం పాలనాధికారాలతో

న్యూఢిల్లీ, జన 2

ఉప్పు పరిశ్రమ అభివృద్ధి వ్యవహారాలను చూచేందుకు స్వయం పరిపాలనాధికారంగల ఉప్పు వ్యవహారాల కేంద్రబోర్డు ఒకటి నెలకొల్పాలనివిచారణ సంఘం చేసిన సిఫార్సును కేంద్ర ఉప్పు సలహాబోర్డు బలపర్చింది. ఈ బోర్డు సమావేశం నేడిక్కడ జరిగింది. ఈ విచారణ సంఘానికి కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్ షా అధ్యక్షులు, ఉప్పు సెస్సు చట్టాన్ని సవరించి కేంద్రఉప్పువ్యవహారాల బోర్డును నెలకొల్పాలని ఆ సిఫారసులో పేర్కొన్నారు. ఉప్పుపై సెస్సుద్వారా వసూలయ్యే కొన్ని మొత్తాలు యీ బోర్డు అధీనంలో వుంటాయి, ఉప్పు ఉత్పత్తిదార్లకూ సహకార సంఘాలకూ ఆర్థిక సహాయం చేయడానికీ కార్మిక సంక్షేమానికీ, ఉప్పు ఉత్పత్తి ప్రాంతాలలో అభివృద్ధి పథకాలను రూపొందించి నిర్వహించడానికీ యీ మొత్తాలదనం వినియోగిస్తారు.

ఉప్పు ఎగుమతుల పెంపుదలకు ఒక చిన్న ఎగుమతుల పెంపుదల సంఘాన్ని నెలకొల్పాలనికూడా ఈ సలహా బోర్డు సూచించింది. జపానులోని రసాయనిక పరిశ్రమ ఉప్పువాడకాన్ని తగ్గించడంవల్ల ఇండోనీషియాలో దేశీయ ఉత్పత్తి పెంపుదలవల్ల యీ సంవత్సరం భారతదేశంనుంచి ఉప్పు ఎగుమతులు కొంత తగ్గాయి. విదేశాలలోని దిగుమతి వ్యాపారులతో ప్రత్యక్ష సంబంధాలను పెంపొందించడానికి ఇట్టి ఎగుమతుల పెంపుదల సంఘం విశేషంగా తోడ్పడగలదని యీ సమావేశంవారు నొక్కివక్కాణించారు.

ఈ సమావేశం ఆమోదించిన ఇతర సిఫార్సులు. ఉప్పుఉత్పత్తి ప్రాంతాలతో నిమిత్తం లేకుండా ఉప్పుఉత్పత్తిదార్లందరూ తప్పని సరిగా రిజిస్టరు చేయించుకోవాలి లేక లైసెన్సులు పొందాలి. ప్రస్తుతం 10 ఎకరాలలోపు ఉప్పుమళ్ళు గలవారు లైసెన్సులు పొందనక్కర్లేదు. పది ఎకరాలలోపు ఉప్పుమళ్ళు గలవారు సాల్టుశాఖవారితోనూ, అంతకుమించిన ఉప్పుమళ్ళు గలవారు లైసెన్సులు పొందాలని యిప్పుడు సిఫార్సు చేశారు. ఉప్పు సెస్సు ఎకరాల ప్రాతిపదికపైగాక ఉత్పత్తి ప్రాతిపదికపై విధించాలి. ఒక సంవత్సరంలో ఉత్పత్తి అయినమొదటి 5 వేల మణుగులపైన సెస్సులేదు.

తయారీఉప్పులో సోడియంక్లోరైడు శాతం మాటికి 98 వంతులుంచేటట్లు ఉప్పు నాణ్యాన్ని పెంపొందించారు ఉప్పు పరిశ్రమకు పరిశ్రమల (అభివృద్ధి క్రమబద్ధం) చట్టం నిబంధనలనువర్తింపచేయాలనీ, కొలత పద్ధతినిగాక తూనిక పద్ధతిలో ఉప్పును విక్రయించే విధానంసత్వరంగా అమలు జరగాలన్న సిఫార్సులనుకూడా ఆమోదించింది.

దృశ్య శ్రవ్య విద్యా విధానానికిసంబంధించిన సమస్యలు

న్యూఢిల్లీలో జాతీయ మండలి సమావేశం

న్యూఢిల్లీ, జన 2

ఇటీవల పునర్నిర్మితమైన జాతీయ దృశ్య ద్రవ్య విద్యామండలి న్యూఢిల్లీలో జనవరి 5న సమావేశం అవుతుంది. ఈ సమావేశం రెండు రోజులపాటు జరుగుతుంది మండలి అధ్యక్షుడు విద్యా మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి అయిన శ్రీ ఆర్-పి వాయక్ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

జాతీయ దృశ్యశ్రవ్య విద్యాసంస్థను ఏర్పాటు చేయడం దృశ్యశ్రవ్యవిద్యకు సంబంధించి తృతీయ ప్రణాళికలో చేర్చదగు పథకాలు, విద్యామంత్రిత్వశాఖలో దృశ్యశ్రవ్య విద్యా విభాగంలో ప్రదర్శన శాఖను ఏర్పాటు చేయడం దృశ్య శ్రవ్య విద్యా పరికరాలకు సంబంధించిన వివిధ పథకాల పురోగతి మున్నగు విషయాలు యీ సమావేశంలో చర్చకు వస్తాయి-

దృశ్యశ్రవ్య విద్యను ప్రచారంలోకి తేవడానికి తీసుకోదగు చర్యలను గూర్చిగూడా సభ్యులు చర్చిస్తారు-

జాతీయ దృశ్యశ్రవ్య విద్యామండలి 1955 మేలో జరిగిన రెండవ సమావేశంలో చేసిన సిఫార్సులను అమలు జరపడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న చర్యలను గురించికూడా చర్చ జరుగుతుంది-

ఖిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణప్రగతి

భారతీయ ఇంజనీర్ల కృషి

కొత్తఢిల్లీ, జనవరి 2

"పదిహేడునెలల క్రిందట ఇక్కడ నిర్మాణ కృషి ప్రారంభమయింది. ఈ నెలలో మొదటి బ్లాస్ట్ ఫెర్నెసు పనిచేయడం మొదలు పెడుతుంది. ఎంతోమంది నిబ్బందీ, ఎన్నో శ్రేణు యంత్రాలు, జీపులు, ట్రక్కులు అవార్నిలు పనిచేయడంవల్ల యీమాత్రము సాధించగలిగాం" అని ఖిలాయ్‌ఉక్కు ఫ్యాక్టరీ ప్రాజెక్టు చీఫ్ ఇంజినీరు శ్రీ ధాని చెప్పారు.

దీని చుట్టు ప్రక్కల అనేక మైళ్ల దూరంవరకూ ఎక్కడ చూచినా జీపులు, ట్రక్కులు, శ్రేణులేకనిపిస్తాయి. రైలు రోడ్లు, పాగగొట్టాలు నిర్మించబడ్డాయి. మీరు ఒక రోడ్డు వెంటవెళ్లి మళ్ళీ తిరిగిరావాలనుకునేసరికి అక్కడ గోతులు, కందకాలు వుండడము వల్ల మరొక రోడ్డుకోసం వెతుక్కోవలసి వుంటుంది. ఇక్కడ పని అంతత్వరగా, అంత వైవుణ్యంతో, రాత్రింబగళ్ళు సాగింది. ఖిలాయ్ ఉక్కు కర్మాగారములో పని అతి ముమ్మరంగా సాగుతోంది. ప్రతివారూ 1959 జనవరి 26 కోసం, ఖిలాయ్‌ఉక్కు ఫ్యాక్టరీ అవతరణకోసంఎదురుచూస్తున్నారు.అక్కడి ప్రకృతి దృశ్యాలు అతివేగంగా మారిపోతున్నందున అనుకున్నరోజుకు యీ ఫర్నెస్ పని ప్రారంభించగలదు.

ఇక్కడ పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు, ఇంజినీర్లు, జాపీపనివాళ్ళు, సూపర్ వైజర్లు అంతా మొత్తము 60,000 మంది వున్నారు. వీరందరూ రాత్రింబవళ్ళు పనిచేస్తున్నారు. రష్యా భారత దేశాలు యీ ప్రాజెక్టును సమష్టిగా నిర్మిస్తున్నాయి. ఈ ప్రాజెక్టు ప్లాను విడిభాగాల శాంపుకు 65,000 డాలియింగులు రష్యానుంచివచ్చాయి. తర్వాత ప్రధానయంత్రం, పరికరాలను రష్యా సప్లయి చేసింది. ఈనిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అభివృద్ధికి కూడా రష్యా సాయపడుతున్నది. భారతీయ సిబ్బంది రష్యాలో శిక్షణ పొందడానికి సహాయం చేస్తున్నది.

రూర్కెలా ఉక్కు ఫ్యాక్టరీ జర్మనీ సహాయంతోనూ, దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీ యునైటెడు కింగ్‌డమ్ సహాయంతోను నిర్మిస్తున్నారు. ఈ రెండు ఫ్యాక్టరీలకు అవసరమైన సమస్తమైన పరికరాలు ఆఖరుకు చిన్న చిన్న మేకులతోసహా ఆ రెండుదేశాలనుంచి తీసుకువచ్చి ఆ దేశాల సాంకేతిక ప్రవీణుల ప్రత్యక్ష అజ్మాయిషీక్రింద స్వయంశక్తి అనుకూర్చి నెలకొల్పుతున్నారు. ఈవిధముగా చేయడంవల్ల అనేక ప్రయోజనాలున్నాయి. ఉక్కు చట్రాలు నిర్మించేవని భారతీయ సంస్థలకు అప్పగించారు. సోవియెట్ ఇంజినీర్లతోడ్పాటుతో భారతీయ ఇంజినీర్లు యీయంత్రాలను నెలకొల్పుతారు. ప్రస్తుతం సోవియెట్ ఇనుము, ఉక్కు వ్యవహారాల మంత్రిత్వశాఖపంపిన ప్రవీణులు 110 మంది యిక్కడ వున్నారు. గెజిటెడు, నాన్ గెజిటెడు హోదాలుగల భారతీయ ఇంజినీర్ల సంఖ్య 600.

రోలింగు మిల్లుల ఇంజినీరు- ఇన్-ఛార్జి ఆఫీసు గదిలో భారతీయ, రష్యన్ ఇంజినీర్లలోని కొందరు ముఖ్యులు అక్కడ సమావేశమైవారు, ఉన్నట్టుండి ఒక యువకుడు లోపలకు ప్రవేశించి "అయ్యా, పట్టిపూత పని పూర్తయింది. తర్వాత పని మొదలు పెట్టడానికి పంచాంగంచూచి ముహూర్తం నిర్ణయించి తమరు ఎప్పుడు దయ చేస్తారో సెలవియ్యండి" అన్నాడు- అప్పుడు శ్రీ ధానీ ఇలా అన్నారు: "ఇదేశుభసమయం. అంటే యీక్షణంలోనే తర్వాత పనిని ప్రారంభించు. పనిని మొదలుపెట్టేది మీరుగాని నేను కాదు." ఇది విని ఆ యువకుడు గిరుక్కున వెనక్కు తిరిగి వెళ్ళిపోయాడు. "ఇక్కడ పనిచేసేవారందరూ మెరికల వంటివారు" అని శ్రీ ధానీఅన్నారు,

ఖిలాయ్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఇంజినీర్ల సగటువయస్సు 25 సంవత్సరాలు. ఖిలాయ్‌ఫ్యాక్టరీని నిర్మిస్తున్నది ఈ యువకులే. వారు చేసే ప్రతిపనికి రామ అంకితమై పోశారు. అందువల్లనే వారికి మంచిరోజు, అంకురార్పణకు పూజలు కావాలంటారు. కాని మనకు వ్యవధి లేదు.

ఇంతమాత్రం చేత ఖిలాయ్ లో లాంఛనప్రాయమైన ప్రారంభోత్సవాలు లేవనికాదు. బొగ్గుబట్టీ పని ప్రారంభించేటప్పుడు చిన్న ఉత్సవం జరిగింది. ఆ బట్టీని వెలిగించడానికి ముందే పంచలోహాలను అందులో వేయాలని సంకల్పించారు.సోవియెట్ చీఫ్ ఇంజినీరు చివరక్షణంలో యిలా అన్నారు: "అందులోవేసినరూపాయి నాణేన్ని చూడనియ్యండి. అది యీనాటిదో పాతశాలవుదో తెలుసుకోవాలనుకున్నాను. అది స్వతంత్ర భారతదేశపు నాణెమే. మీనాణెమయితేనే మీకు అదృష్టాన్ని కలిగిస్తుంది."

ఖిలాయ్ ఫ్యాక్టరీలో రకరకాల మనుష్యులున్నారు. చొరవ, దూరదృష్టి, ఉత్సాహం కలవారున్నారు- ఏమీ తెలియనివారూ వున్నారు. విద్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్

ప్రకటన

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనమును దర్శించు ప్రేక్షకులు స్టాల్ హోల్డర్ల సౌకర్యార్థము బ్యాంక్ యొక్క "పే ఆఫీసు" ను ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో గల, ఎగ్జిబిషన్ కార్యాలయపు బిల్డింగ్ భాగములో ప్రారంభించబడినది. ఈ కార్యాలయము ఉదయం 10-30 నుండి 12-00 మరియు సాయంత్రం 4-30 నుండి 9-30 గం॥ వరకు పనిచేయుచు అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారములు నిర్వహించగలదు.

అద్భుతమైన 6 వ సంయుక్తవారము.
జయంతీ వారి

పెళ్లినాటి ప్రమాణాలు

నటవర్గము:- నాగేశ్వరరావు, జమున, రాజసులోచన, యస్. వి.రంగారావు, రమణారెడ్డి.

నిర్మాత-దర్శకుడు:- కె.వి. రెడ్డి B. Sc. (Hons)

దీపక్ మహల్ & ప్యారడైజ్
హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-15. 6-0 & 9-15 గం॥

రాజరాజేశ్వరి - వరంగల్.

(Cima) నవయుగ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

అరేబియన్ నైట్సునుండి గ్రహించినట్టి మిక్కిలి సాహసోపేతమైన గాథ.

నియోలైట్ ఫిలింస్ వారి

* సన్ ఆఫ్ సిందబాద్ *

తారాగణం: ప్రేంనాథ్, జబీన్, నిషి, తివారీ, సుందర్, కక్కు, భగవాన్, పూర్ణిమ.

దర్శకత్వం: నానాభాయ్‌భట్. సంగీతం. చిత్రగుప్త.

కృష్ణా పిక్చర్‌హౌస్
హైద్రాబాద్. మల్లేపల్లి.

ప్రతిరోజు 4 ఆటలు:
పగలు 12-30, 3-30, సాయంత్రం 6-30, 9-30 గం॥

(Trupix) సినీకార్పొరేషన్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

అడుగడుగునా ఉత్కంఠతతో నిండిన అత్యుత్తమ కథావస్తువు.

వింతలు, వినోదములకు తప్పక చూడండి:

గోల్డెన్‌ముఫీస్ వారి అద్భుత చిత్రం

"టాక్సి 555"

తా॥ ప్రదీప్‌కుమార్, షకీలా, మహీపాల్, అజ్రా, (మదర్ ఇండియా ఖ్యాతి) లలితాపవార్, సుందర్, మారుతి.

దర్శకుడు: లేఖ్‌రాజ్ బాఖ్రి. సంగీతం: సర్దార్ మాలిక్.

అశోక్- హయిద్రాబాదు.

నేడు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥

(Trupix) విజయా విడుదల.

రేడియో

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఆదివారం, జనవరి 4

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 కార్యక్రమవివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 మందాకిని (సంస్కృత కార్యక్రమము) 7-30 వై. సత్యనారాయణ్: సితార్ 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం. వా. 8-15 హిం-వా, 8-30 వై. సత్యనారాయణ్: సితార్ 8-45 పిల్లలకు కొత్త పాటలు (ఉర్దూ) 9-00 పిల్లల కార్యక్రమము (ఉర్దూ) 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ (భ), 1-00 వాద్యగోష్ఠి (మ్రదాస్ నుండి రిలే) 1-30 ప్రాదేశిక సుగమ్‌సంగీత్ (ఎ.భ). 1-50 తె-వా, 2-00 వై. సత్యనారాయణ్: సితార్ 2-10 ఉ-వా, 2-20 'ఆటవిడుపు' పిల్లల కార్యక్రమము (మ్రదానుండి రిలే), 3-00 వాతావరణ సూచన ప్రసారసమాప్తి-

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 "నగరవాణి" 7-00 తె. వా, 7-15 కన్నడమున కార్యక్రమము 7-30 ప్రకటింపబడును 8-30 [ఢిల్లీనుండి రిలే] 8-50 సుగమ్‌సంగీత్ (ఎ.భ), లేగమ్ అఖ్తార్ 9-00 ఆం. వా, 9-15. ఉ-వా, 9-30 అఖిలభారత నాటక కార్యక్రమము "ఇండర్ సభా" [ఢిల్లీ నుండి రిలే] 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8.45 ప్రసార సమాప్తి.

ప్రసారము 1 [తరువాయి]

9-00 ఎస్. విహాకపాణి (ఎ. భ) 9-30 ప్రసార సమాప్తి.

30.86మీ (9720 కిలోసై)

మ॥ 12-20 హైదరాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతము (భ). 2-20 హైదరాబాద్ ఎ వలె 3-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 హైదరాబాద్ ఎ వలె 7-45 పదాలు, జావళీలు [ఎ. భ]. 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని 7-00 తె-వా 7-15 "మందాకిని" [హైదరాబాద్ నుండి రిలే] 7-30 సంగీత నాటికాగీతాలు (ఎ.భ), 7-45 సంగీతశిక్షణ (హైద్రాబాద్ నుండి రిలే) 8-00 ఆం-వా. 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 1-00 వాద్యగోష్ఠి [మ్రదాస్ నుండి రిలే] 1-30 గాత్ర సంగీతము (భ), 1-50 తె-వా, 2-00 వయొలిన్ యుగళం: నిలయ విద్యాంసులు 2-20 ఆటవిడుపు [మద్రాస్ నుండి రిలే]. 3-00 ము సు నూ రి వేంకటరమణ మూర్తి ఎన్. సి హెచ్, కృష్ణమాచార్యులు: వయొలిన్ డి. రామమోహనరావు: మృదంగం 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ప్రసారం పబడును 8-30 ఆంగ్లంలో ప్రసంగము 8-45 ప్రకటింపబడును 9-00 ఆం.వా, 9-15 లలితసంగీతం: ఒ. ఎం. గోపాలరావు 9-30 అఖిల భారత నాటకకార్యక్రమము "ఇండర్ సభా" [ఢిల్లీనుండి రిలే], 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాదు బ్లాకు

హైదరాబాద్, జనవరి 1

కరీంనగరం జిల్లాలో యీనాడు హుస్నాబాదు బ్లాకుతోసహా తొమ్మిది బ్లాకు అభివృద్ధి మండలాలు స్థాపితమైనవి, కరీంనగరం తాలూకా ప్రాంతంలో హుస్నాబాదును కలిపి మూడు బ్లాకులున్నవి. యీ బ్లాకు డిసెంబరు 10 వ తేదీనుండి అమలులోకి వచ్చింది.

హుస్నాబాదు బ్లాకు ఇతరతాలూకాల వెనుకబడిన దశలో వున్నా హుస్నాబాదులో మాత్రం పునర్వికాస కార్యక్రమాలు చురుకుగా కొనసాగుతున్నాయి. హుస్నాబాదులో ప్రస్తుతం మాధ్యమికోన్నత పాఠశాల, హాస్పిటల్, పశు వైద్యశాల, ప్రసూతిశాల ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్నవి. వీటితోపాటు ఇక్కడ గ్రంథాలయం, సంస్కృత పాఠశాల, వయోజన పాఠశాల వ్యవసాయ గిడ్డంగి, బహుళార్థ సాధక సహకార సంఘం, అంబర్ చరఖా సంఘం వ్యాయామశాల, యువజన క్లబ్బు మరియు చేనేత సహకార సంఘాలు సక్రమంగా నడుస్తున్నాయి.

హుస్నాబాదులో గ్రామ పంచాయతీ ఉన్నది. పంచాయితీ అధ్యక్షుడు శ్రీ బి. లక్ష్మీకాంతరావుగారు. యీ గ్రామ పంచాయితీకి యీ గ్రామంలో ప్రతి శుక్రవారం జరుగు సంతపైవచ్చు పన్ను ఎంతో ఆధారభూతంగాఉన్నది. ఇక్కడ ఎల్లమ్మ జాత్ర వైశాఖ శుద్ధ పౌర్ణమినుండి వారంరోజులు జరుగుతుంది జాతరలోసుమారు 5000 మంది యాత్రికులు పాల్గొంటారు. యీ జాతరకు గ్రామపంచాయితీ పశువాన మూడు ఎకరాల తొమ్మిది గుంటల భూమి యాత్రికుల సౌకర్యార్థం ఆక్రమించబడింది.

హుస్నాబాదు బ్లాకులో 67,600 జనాభా కలిగియున్న 40 గ్రామాలు చేర్చుకొనబడినవి. హుస్నాబాదు బ్లాకు యొక్క ప్రారంభోత్సవం జానున్నది. ప్రస్తుతం శ్రీ ఎం. ఎల్. నరహరిగారు బ్లాకు అభివృద్ధి అధికారిగా వ్యవహరిస్తున్నారు. హుస్నాబాదు ప్రజల సహకారానికి పరాకాష్ఠగా ఎల్లమ్మ ప్రాజెక్టునుఉదాహరింపవచ్చును ఎల్లమ్మ ప్రాజెక్టు మునుకలోనున్న 500 ఎకరాల పట్టాభూమి గ్రామీణులు ఉదారంగా వదులుకొన్నారు. ఈ భూమి విలువ 80,000రూపాయలవుతుంది. ఈ ప్రాజెక్టు క్రింద 5 వేలఎకరాల భూమి సాగులోకి వస్తుంది, ప్రాజెక్టు నిర్మాణానికి మూడు లక్షలు వ్యయపరచబడింది. హుస్నాబాదు గ్రామంలోగల జీర్ణ దేవాలయాలను ఉద్ధరించేందుకే కాకుండా గ్రామనిధిగా ఉపకరించుటకుగాను ప్రతి పంట సందర్భంలో ఎకరా ఒకంటికి 8 సేర్ల ధాన్యాన్ని సేకరించు ఉద్దేశంకలదని పంచాయితీ అధ్యక్షులు యీ మధ్య వివరించారు. బ్లాకు కార్య నిర్వహణ వ్యవహారాలను పర్యవేక్షించుటకుగాను జిల్లా కలెక్టరు శ్రీ సి. సూర్యారావుగారు హుస్నాబాదు 25 వ తేదీన సందర్శించి ఎల్లమ్మ ప్రాజెక్టు మరియు స్కూలు దవాఖాన ప్రత్యేకంగా తిలకించారు.

.....

రెండవ ప్రణాళికలో రైల్వేల అభివృద్ధి

కనీసం ఇంకొక రు. వంద కోట్లు కావాలని శ్రీ జగజీవన్ రామ్

మదురై, జన 2

రెండవ ప్రణాళిక క్రింద రైల్వేల అభివృద్ధికి నిర్ణయింపబడిన గరిష్ఠప్రమాణాల అందుకొనుటకై ప్రణాళికలో అలాట్ చేయబడిన మొత్తంకన్నా మరో వంద కోట్ల రూపాయలయినా అవసరమని రైల్వేలమంత్రి శ్రీ జగజీవన్ రామ్ ఇక్కడ పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

మనదేశంలో ప్రస్తుతం వాగెన్ల పరిస్థితి బాగానే ఉన్నదని మనకు ఇప్పుడు రైల్వేలలో తగినన్ని కోచేలు అవసరమై ఉన్నాయన్నారు వీరు. ప్రస్తుత ప్రణాళికాకాలంలో దక్షిణాది నకొత్త రైల్వేలైన్లు వేయడం సాధ్యం కాదన్నారు. రోడ్డు సౌకర్యాలు అభివృద్ధిచెందనిప్రాంతాలలో కొత్తలైన్లు వేయడం తగునన్నారు.

సిద్దిపేటలో విద్యుచ్ఛక్తి ఇబ్బంది

సిద్దిపేట, జనవరి 2

సిద్దిపేట పట్టణములో విద్యుచ్ఛక్తి సరఫరా ప్రారంభమై 18 మాసములు అయినది కాని నేటికి మెయిన్ రోడ్లకు తప్ప ఇతర రోడ్లకు ఇండ్లకు ఈ సౌకర్యము లేదు. ప్రారంభోత్సవము నాడు మాత్రము మొదట వారి జన వాడకు వెనుకబడిన జాతులవాడలకు ఈ సౌకర్యము కల్గిస్తామన్నారు. కొందరు ప్రముఖుల ఇండ్లకు మాత్రము తాత్కాలికంగా కర్బైపోల్స్ సహాయముతో లైట్లకు విద్యుచ్ఛక్తి సౌకర్యము కల్గించినారు. ఇక పూర్వపు బీదలు నివసించు వీధులలో గల మున్సిపల్ కందిళ్ళుకూడ తీసివేసినారు. ఇందువలన ప్రజలకు చాల ఇబ్బంది జరుగుచున్నది. (స్వ.వి.)

పంటల అభివృద్ధికి రేడియోధార్మిక శక్తి

మాస్కో, జనవరి 2

మొక్కలు తడితర ప్రాణులు పెరగడానికి కొద్ది మోతాదులలో సహజ రేడియోధార్మిక పదార్థాలుఅవసరం.

ఇటువంటి మూలపదార్థాలు ప్రకృతిలో కొల్లలుగా వున్నాయి; మట్టిలోనూ, నీటిలోనూ, వాతావరణంలోనూ కొద్దిగా ఎప్పుడూ వుంటాయి. అవి మానవ,జంతు శరీరాలలోకూడా వుంటాయి. మూలాహారాలకు యీ రేడియోధార్మిక పదార్థాలను బహుకొద్ది మోతాదులలో చేర్చితే మొక్కలు బాగాపెరిగి ఎక్కువ పంట నిస్తాయన్నది నిర్ధారణ అయింది. ఉదాహరణకు, పంచదార దుంపలోని పంచదార, ధాన్యంలోని మాంస కృత్తులు ఎక్కువవుతాయి మొక్కలు త్వరగా పంటనిస్తాయి. రేడియోధార్మిక పదార్థాలు వేసినట్లయితే,రబ్బరుపంట నిచ్చే కోల్ సాగిజ్ అనేచెట్టు మంచి ఫలస్థానాన్నిస్తుందని, రబ్బరుపంట ఎక్కువవడమే కాక మరింత మేలురకం రబ్బరు లభ్యమవుతుందని సోవియటు శాస్త్రజ్ఞులు కనిపెట్టేరు.

ఈపదార్థాలు, పండ్లు త్వరగా పండడానికీ, వాటిలోని పంచదార ఎక్కువ కావడానికీ తోడ్పడతాయని పరిశోధనలవల్ల వెల్లడయింది.

కొద్ది మోతాదులలో యీ సహజ రేడియోధార్మిక మూలపదార్థాల వినియోగం వ్యవసాయానికెంతో లాభదాయకం. రేడియమ్, యురేనియమ్, థోరియమ్, ఎమారియమ్ మొదలైన సహజ రేడియోధార్మిక మూల పదార్థాలు, ప్రకృతిలో అవి వున్న మోతాదులలో ప్రాణులన్నిటికీ నిరపాయకరమేకాకుండా వాటి పెరుగుదలకు అవసరంకూడాను. మోతాదు ఎక్కువైతే మాత్రం ప్రమాదం. తక్కిన పోషక మూల పదార్థాలన్నిటివలెనే సహజ రేడియోధార్మిక పదార్థాలు కూడా అవి ఎంతెంత వున్నాయన్న దానిని బట్టి లాభదాయకమైనా కావచ్చును. హానికరమైనా కావచ్చును.

కొత్తరకం ఎరువు

పంటలను ఎక్కువ చెయ్యడానికి జీవసంబంధమైన ఎరువులనూ, ఖనిజ ఎరువులనూ వేయాలని రైతులందరికీ తెలుసు. ఒక్కొక్కరకం ఎరువు మొక్కలకు ఒక్కొక్కవిధంగా మేలు చేస్తుంది. కాబట్టి మిశ్రమ ఎరువులు అన్నిటికంటె వుత్తమమైనవి. వాటి నుండి మొక్కకు కావలసినంత నత్రజని, ఫాస్ఫేసియం,భాస్వరం లభిస్తాయి. ఇటువంటి మిశ్రమ ఎరువును సోవియటు శాస్త్రజ్ఞులు తయారు చేశారు. ఇది ఎమోనియా, సూపర్ ఫాస్ఫేటు మిశ్రమంతో కూడిన పీట్ ఎరువు- దీని వల్ల పంటలు ఎక్కువయ్యాయి కూడాను-

.....

కేరళ బేసిక్ విద్యా ప్రణాళిక

మదురై, జనవరి 2

కేరళ ప్రభుత్వం సిద్ధంచేసిన బేసిక్ విద్యా ప్రణాళికను ఈ నెల 18 నుండి మ్రదాస్‌లో సమావేశం అవనున్న కేంద్ర విద్యా సలహాబోర్డు పరిశీలింపగలదని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి ఇక్కడ పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

బనారస్ విశ్వ విద్యాలయ పరిస్థితిని గూర్చి ఈ నెలాఖరులోగా బనారస్ విశ్వవిద్యాలయపు అన్ని కళాశాలలు తెరవబడగలవని, అవసరమైనచో వేసవిలో గూడా చదువులు కొనసాగింప బడగలవని వివరించారు.

జ్యోతిర్వేదసంసత్

షష్ఠ సమావేశము

సికింద్రాబాద్, జనవరి 2

సికింద్రాబాదు పట్టణమునగల లాలాగుడి మున్నాలాల్ సంస్కృత కళాశాలాభవనమున శ్రీ జ్యోతిర్వేద సంసత్ వారి షష్ఠ సమావేశము డి. 4-1-1959 శ్రీ విళంబినామ సంవత్సర మార్గశిర బ॥ 10లు ఆదివారము సాయంకాలము గం॥ 4 కు ఆచార్య బ॥ శ్రీ॥ శాస్త్రుల విశ్వనాథశాస్త్రి గారి అధ్యక్షతన జరుగ గలదు.

ఇందు జ్యోతిశ్శాస్త్రముపై బ్ర॥శ్రీ॥ మక్కపాటి సోమసుందర సిద్ధాన్తి గారు పంచాంగ రచనావిధానముపై బ॥ శ్రీ॥ బిజుమళ్ళ మాధవశర్మ సిద్ధాన్తిగారు ఉపన్యసింతురు.

హైదరాబాదుకు ఐక్యరాజ్య సమితి ప్రతినిధివర్గం రాక

హైదరాబాద్, జనవరి 1

ఐక్యరాజ్య సమితి నియమించిన "సమాజాభివృద్ధి పరిశీలనబృందం" జనవరి 5 వ తేదీన మ. 2-05 గంటలకు హైదరాబాదు వస్తారు. ముఖ్యమంత్రి ప్రణాళికమంత్రితో వారు సంప్రదిస్తారు, పాన్‌నగర్, విశాఖపాదు, రాజేంద్రనగర్ ప్రాంతాలు పర్యటిస్తారు. రాజకీయ పార్టీ నాయకులతోనూ, అభివృద్ధి కమిషనర్‌తోనూ, శాఖాధిపతులతోనూ చర్చలుజరిపి, 9 వ తేదీ మ. 2-45 గం. కు మ్రదానుకు బయలుదేరి వెళ్ళుతారు.

పెద్దకోడెపాక చేనేత సహకార సంఘం

తృతీయ అష్టమ వార్షిక మహాసభ

పెద్దకోడెపాక, జనవరి 2

ఈమధ్య పెద్ద కోడెపాక చేనేత సహకార సంఘ తృతీయ అష్టమ వార్షిక మహాసభ శ్రీ పన్నాటి వెంకటయ్యగారి అధ్యక్షతలో జరిగెను. మహాసభలో 60 మంది సభ్య పారిశ్రామికులు పాల్గొనిరి. మహాసభలో శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ (డిప్యూటీ స్పీకర్, ఆంధ్ర ప్రదేశ్) శ్రీ కుసుమ నరసయ్య వరంగల్ జిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జి. దశరథము అసిస్టెంట్ సెక్రిటరీ ఆఫీసర్ వరంగల్ శ్రీ హెండ్‌లూమ్ ఇన్స్‌పెక్టర్ వరంగల్ శ్రీ పంతం పాపయ్య కార్యదర్శి చే.నే.స.సం పెద్ద పెండ్యాల శ్రీ బి. కైలాసం మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు శాయంపేట. తదితర ప్రముఖులు అంతా పాల్గొని తమ అమూల్య సందేశము లిచ్చిరి.

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ తమ ప్రారంభోపన్యాసములో మన మెట్లా సుసంఘటితమై సంఘాలను స్థాపించుకొని ఎలా అభివృద్ధి యగుచున్నది, యికముందు మన పరిశ్రమను అభివృద్ధి పరచుటకు యెలా ప్రయత్నము చేయవలసినదీ ప్రబోధించుతు ప్రభుత్వమువారు మనకు ఏలా సహాయ పడుచున్నది, అన్ని వివరముగా నుడివిరి.

శ్రీ కుసుమ నరసయ్యగారు ఉపన్యసించుతూ, మనము సంఘాలు స్థాపించుకొనినది పరిశ్రమాభివృద్ధికే కాకుండా ప్రతి పారిశ్రామికునకు చేతినిండా పనిగలిగించుట సంఘముఖ్యోద్దేశమైయున్నదని క్రమే ణా ప్రతి పారిశ్రామికునకు పనికల్పించు ఉద్దేశ్యముతో సంఘ కార్యకర్తలు ముందుకు పోవలయునని నుడివిరి.

శ్రీ జి- దశరథముగారు ప్రభుత్వం మనకు కొన్ని లక్షల రూపాయలు సహాయము చేయుచున్నదని వాటిని మన అభివృద్ధికి సద్వినియోగం చేసుకోవలయునని ఉపన్యసించిరి.

శ్రీ హేండ్‌లూమ్ ఇన్‌స్పెక్టరు గారు ఉపన్యసించుచు సహకార సంఘాలద్వారా మీ పరిశ్రమను ఎంతో అభివృద్ధి పరచుకునే అవకాశమున్నదికాని తమ కార్యకర్తలు సమయమును తీసుకోక ఎంతగానైతే ఆశించామో అంతగా అభివృద్ధి పొందటములేదు. యికనైన సంఘ కార్యకర్తలు పారిశ్రామికులు మేల్కొని సంఘాభివృద్ధికి పాటుపడగలరని బోధించిరి.

శ్రీ బి- కైలాసంగారు మాట్లాడుచు సంఘము ఏ ఒక్కరి సొమ్ము కాదని దానిపై అందరికీ అధికారము గలదని ఒక్కరే అధికారములను ఏండ్లతరబడి చేపట్టి సంఘ పరిస్థితులను యితర పారిశ్రామికులకు తెలియకుండా చేయుటేకాక సంఘాభివృద్ధికి కూడా పాటుపడుటలేదని ఇకముందు ఇట్లు జరిగిన మన సంఘాలు అభివృద్ధి పొందవని ప్రతి యేటా మనసభలు జరిగి కొత్తవారు అధికారమునకు వచ్చిననే కాని సంఘంఅభివృద్ధిపొందుటేకాక సంఘ కార్యక్రమము కూడా ప్రతిఒక్కరికి తెలుసు అవకాశముండునని సహకారఉద్దేశ్యము అదే కావున మనము అదేవిధానము అవలంబించిన మన సంఘము బాగుపడునని నుడివిరి.

శ్రీ పంతం పాపయ్యగారు ఉపన్యసించుతూ సంఘాభివృద్ధికై అందరు పాటుపడవలయునని కోరిరి.

ఆతర్వాత శ్రీ కొండాలక్ష్మణ్ గారు కరీంనగరం వెళ్ళిరి, శ్రీ హేండ్‌లూం ఇన్స్‌పెక్టర్ వరంగల్ శ్రీ కుసుమ నరుసయ్య, శ్రీ జి. దశరథము శ్రీ పంతం పాపయ్యగార్ల అధ్వర్యములో ఈ దిగువ తీర్మానములు అంగీకరించబడెను.

మొలుగు తాలూకా పారిశ్రామికులు మన సంఘములో సభ్యులుగా యుండిరి. వారిని మొలుగు చేనేత స. సంఘములోనికి మార్చుచేయుటకై పెట్టుకొనబడినదానిని ఈ సభవారు విడిపోవుటకు ఏకగ్రీవముగా ఆమోదించిరి- ప్రభుత్వమునుండి అప్పుపొందుటకు మరియు నష్టపోయిన దొందరలో మంజూరి యిచ్చుటకు ఇతరమైన ముఖ్యమైన తీర్మానములుఅంగీకరించబడెను.

కార్యదర్శిగారి నివేదిక సభవారు నిరాకరించి మొత్తము లెక్కలు పరిశీలించినదేకాని నివేదిక సభముందుంచవలదని లెక్కల పరిశీలనకయి ఒక పరిశీలనకమెటిని ఉదిగువవారితో నిర్ణయించుటకు ఏకగ్రీవముగా ఆమోదించిరి. పరిశీలన జరిపి పరిశీలన రిపోర్టును మళ్ళీమహాసభముందుంచవలయునని పరిశీలన కమెటివారిని కోరుచూ తీర్మానించబడెను.

కుసుమ నరుసయ్యగారు వరంగల్' పంతం పాపయ్యగారు పెద్దపెండ్యాల' బి కైలాసంగారు శాయంపేట, కుసుమ స్వామిగారు శాయంపేట, కొండా వెంకటయ్య పెద్దకోడెపాక, గడ్డం సమ్మల్లు కానిపర్తి

ఆతర్వాత ఈ క్రింది విధముగా ఎన్నికలు జరిగెను.

తవుటంరాజయ్యగారు అధ్యక్షుడు చెర్లపల్లి, సామల గుండయ్యగారు కొప్పుల ఉపాధ్యక్షుడు, బిట్ల మెట్టయ్యగారు నీరుకుల్ల కార్యదర్శి, ముదిగొండ గోపాల్‌గారు శింగారం కోశాధిపతి. సభ్యులు:- బాసని రామస్వామి, మామిడి రామలింగం, దాసరి లక్ష్మయ్యగార్లు శాయంపేట, పాదుతల్లి బొందయ్యగారుకానిపర్తి, దాసరి ఉప్పలయ్యగారు పెద్దకోడెపాక, ఎర్రెడ ఉప్పలయ్యగారు ఆత్మకూరు, దాసరి కనకయ్యగారు కొండ.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్, ఫోన్. నెం-48

హైదరాబాదు, జనవరి 2

బంగారం	113-10-0
ఆర్నోక్ చీపులు	114-0-0
సవరసు	78-8-0
వెండి 100 తు	191-8-0
చిల్లర తు 1 కి	1-15-0

మహిళ్ళాపరాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్స్. ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు ఫోన్ 4412

హైదరాబాదు జనవరి 2

120 సేర్లు. వల్లా ఒక్కంటికి	
పొడ్డుబియ్యం	48-0-0 51-0-0
వెంబర్లు కొ॥	51-0-0 53-8-0
పాంబర్లు పా॥	68-0-0 64-0-0
కొత్తపాంబార్లు	53-0-0 57-0-0
హాకలు	30-0-0 40-0-0
వరంగల్ పాంపా	68-0-0 73-0-0
కందులుపెద్దవి కొ॥	63-0-0 64-0-0
కందులుచిన్నవి కొ॥	60-0-0 61-0-0
మినుములు	52-0-0 55-0-0
సెనగలు	65-0-0 70-0-0
బెల్లం	39-0-0 44-0-0
పెసర్లు కొ॥	54-0-0 64-0-0
తెల్లజొన్నలు	38-0-0 40-0-0
పచ్చజొన్నలు	30-0-0 32-0-0
మిరపకాయలు	180-0-0 180-0-0
పసుపు	54-0-0 50-0-0
వుల్లిగడ్డ కొ॥	17-0-0 28-0-0
చింతపండు కొ॥	80-0-0 45-0-0
నల్లవుబువలు	33-0-0 33 8-0
తెల్లనువ్వులు	37-0-0 38-0-0
పల్లలు	38-0-0 40-0-0
బోధన్‌చక్కెర (పం॥ 1 కి)	108-0-0
పెద్దకందిపప్పు	90-0-0 93-0-0
చిన్నకందిపప్పు	83-0-0 86-0-0
సెనగపప్పు	83-0-0 78-0-0
పెసరపప్పు	85-0-0 90-0-0
మినుపపప్పు	69-0-0 70-0-0
లంకపిండి	74-0-0 75-0-0
ఆముదాలు	54-0-0 50-0-0
ఇలాకాయ పి	50-0-0 52-0-0
యెర్రనువ్వులు	93-0-0 92-0-0
యెర్ర బొబ్బర్లు	50-0-0 53-0-0
13 సేర్ల మణుగు	
అల్లం	8-0-0 8-12-0
యెల్లిగడ్డ	12-0-0 14-0-0
పల్కుమూనె	14-8-0
కొత్తపాలాకులు బియ్యం	50-0-0
	52-8-0
పాత పాలాకులు	62-0-0 63-0-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

6 వ దిగ్విజయ సంయుక్త వారం!

నటరాట ప్రొడక్షన్స్ వారి

MR. కార్టూన్ M.A.,

జానీవాకర్, శ్యామా, రాజ్ మెహరా, మహమూద్, బైజ్‌శర్మ, షీలాబాజ్, మీనాముంతాజ్, కుమ్‌కుమ్

ప్యాలెస్ కమల్ అజంతా
హైదరాబాద్. హైదరాబాద్. సికింద్రాబాద్.

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30 గం॥

(Trupix) సెలెక్ట్ పిక్చర్స్ సర్క్యూట్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

వేలాది ప్రేక్షకులచే అద్భుతముగా పొగడబడుచున్న ఆకర్షణీయ చిత్రము.

శరత్ ఫిలిమ్స్

* పులి చేసిన పెళ్లి *

[తెలుగు]

తా॥ రాగిణి, పంకజవల్లి, సత్యం.

పాటలు, మాటలు : రావూరి.

ఒకే ప్రాయము:

చిత్రా రహత్
సికింద్రాబాద్. హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-45. 6-0, 9-30 గం॥

లక్ష్మి- వరంగల్. మరియు అశోక్- నిమాజాబాద్

(Cima) (పూర్ణా విడుదల)

నేటి రాత్రి నేటి రాత్రి

చలనచిత్ర రంగంలో గొప్ప హిట్ "డోస్టోవిస్కి" యొక్క క్రైమ్ అండ్ పనిష్‌మెంట్‌కు హిందీ అనుసరణ.

ప్రేక్షకులచే థియేటరులు క్రిక్కిరిసిపోవుచున్నవి.

పారిజాత పిక్చర్స్‌వారి

ఫిర్ సుభహ్ హోగి

తా॥ రాజ్‌కపూర్, మాలాసిన్హా, రెహమాన్, ముబారక్, లీలాచట్నీస్, జగ్‌దీష్‌సేఠి, కమల్ కపూర్, నానాపాలీ సికర్.

నిర్మాత & దర్శకుడు: రమేష్‌సైగల్. సంగీతం: ఖయ్యామ్.

ఒకే ప్రాయము: రాయల్ & లిబర్టి
హైద్రాబాద్. హైద్రాబాద్.

రెండు థియేటరులలోను ఉ॥ 10-0 గం॥ నుండి 1-0 గం॥ మరియు ఆటల సమయములలోను హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥

(Trupix) శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

గ్రామ వార్తలు

గజవెల్లి తాలూకా గ్రామాధికార సంఘము

గజవెల్లి, జనవరి 1

ఈ మధ్య శ్రీ వెంకటనరసింహాచారి, ఎమ్.ఎల్.సి. గారి అధ్యక్షతలో తాలూకా గ్రామాధికారులు సమావేశమై ఫిబ్రవరి 1959 లో తాలూకా మహాసభ జరుపుటకు నిర్ణయించినారు.

ఇందుకు కావలసిన ఆర్థిక సేకరణ మున్నగు కార్యక్రమ నిర్వహణకొరకు ఈ క్రింది ఆహ్వాన సంఘము ఏకగ్రీవముగా ఎన్నుకోబడినది.

ఆహ్వాన సంఘ అధ్యక్షులు: వెంకట నరసింహాచారి ఎమ్. ఎల్. సి. ఉపాధ్యక్షులు కొత్తపల్లి కిషన్ రావు, కార్యదర్శి రాయపురాజు వెంకటరామారావు కోశాధ్యక్షులు అంకిరెడ్డిపల్లి నరసారెడ్డి, సభ్యులు: నరసింహారావు రామసాగరము, సుధాకరరెడ్డి బేగంపేట, రాంచంద్రరావు అహమదిపురము, రాంచంద్రారెడ్డి మంతూరు, గాలిరెడ్డి జాలిగామ, లింగారావు గజవెల్లి, నరసింహారావు వర్గంటి, చంద్రారెడ్డి వేలూరు, యం. రామారావు మరీదుపల్లి, నర్సింహారావు మొలుగు, వెంకటరెడ్డి ఘణపురము, శ్రీనివాసరావు కూచారము, నరుసారెడ్డి అలిరజాపేట, బాలకిష్టయ్య మునిగడప, జనార్దన్ రెడ్డి మొలుగు.

శ్రీత్యాగరాజ స్వామివారి ఆరాధన మహోత్సవము

ఇల్లెందు, జన 2

కంఠం జిల్లా ఇల్లెందు (సింగరేణి కాలరీస్)లో ముప్పదిమూడు సంవత్సరములనుండి శ్రీ త్యాగరాజస్వామి వారి ఆరాధన మహోత్సవసభలు అవిచ్ఛిన్నముగ జరుగుచున్నవి. ఈసంవత్సరము (1959) జనవరి 29తేది మొదలు ఫిబ్రవరి 2 వరకు అయిదు రోజులు పైసభలు జరుగగలవు- సంగీత విద్వాంసులు, పండితులు, కవులు, వాట్యవేత్తలు మొదలైనవారు కార్యక్రమమున పాల్గొనగలరు.

ఈసంవత్సరము సభలకు దయచేయుటకు గౌ॥ మంత్రి శ్రీకళావేంకట్రావుగారు, గౌ॥ మంత్రి శ్రీమందుముల నరసింగరావుగారు దయతో సంగీకరించిరి.

నూతనకలు సీతయ్యగారి అస్తమయం

(స్వ. వి.)

సూర్యాపేట, జన 2

సూర్యాపేట తాలూకా మాతనకల్లు వాస్తవ్యులు, నిష్కళంక దేశభక్తులు, అన్నదాత శ్రీ నైనకంటి సీతారామశర్మగారు 28 డిసెంబర్ న దివంగతులైనారు. పిన్న వయస్సులో పెద్ద పేరు, సంపాదించి, తాలూకా ప్రజానీకానికంతకూ ప్రేమ పాత్రులవ శ్రీశర్మగారి అకాల మరణమునకు చింతించనివారు లేరు,

మండల కాంగ్రెసు, సూర్యాపేట తాలూకా కాంగ్రెసు ప్రత్యేక సమావేశములు జరిపి, శ్రీశర్మగారి మరణమునకు సంతాపమును తెలుపుచూ, వారి ఆత్మకు శాంతి నొసగూర్చ భగవంతు ప్రార్థించుచూ తీర్మానములు చేయుట జరిగినది.

.....

వార్తా ఖండన

మహబూబ్‌నగరం, జన 2

తాలూకా మహబూబునగరము రాజాపురం పంచాయతీ బోర్డువారు భీమమ్మ అను హరిజన స్త్రీని గాడిదపైన ఊరేగించినటులు ఈ మధ్య ఒక వార్త ప్రకటితమైనది. అది అవాస్తవమని సాంఘిక మర్యాదగా నడువవలసినదిగా ఆ స్త్రీకి సలహా ఇవ్వబడినదని తెలుపబడుచున్నది.



చెన్నిన్ పోటీల సందర్భంలో గుమిగూడిన హేమాహేమీలు. [ఎడమనుంచి కుడికి] ఫ్రాన్సిస్కో "పంచో" సెకూరా, ఫ్రాంక్ సెడ్‌మన్; ప్రధాని నెహ్రూ; టోనిట్రాబర్; రాస్ రోజ్ హాల్

అస్సాం, బెంగాల్ సరిహద్దులో పాక్ ఆగడాలు

భారత ప్రభుత్వం గట్టిచర్య తీసుకొనాలని పి. ఎస్. పి. కార్యవర్గ అభ్యర్థన

అల్లాహాబాద్, జనవరి 2

పశ్చిమ బెంగాల్, అస్సాం సరిహద్దుల్లో పాకిస్థాన్ తడవతడవకు కాల్పుల సాగిస్తుండటాన్ని నిరోధింప చేయుటకు భారత ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకొనాలని ప్రజా సోషలిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం అభ్యర్థించినది.

పాకిస్థాన్ సాయుధ దళాలు భారత దేశపు తూర్పు సరిహద్దులో మాటిమాటికి కాల్పులు సాగిస్తుండటం వల్ల సరిహద్దు ప్రాంత ప్రజలందు ఆరక్షణీయ భావం ప్రబలుచున్నదని భారత ప్రభుత్వం పాకిస్తాన్ యొక్క ఆగడలను దురాక్రమణను సమర్థంగా అణచజాలడం లేదని ఈ కార్యవర్గం ఒక తీర్మానంలో పేర్కొన్నది.

భారత ప్రభుత్వం ఇట్టి కాల్పుల గూర్చి అక్షేపణలు తెలిపినా ఉన్న తాధికారులతో సంప్రదింపులు జరిపినా అవి ఎక్కువ ఫలవంతం కావడం లేదని పశ్చిమ బెంగాల్‌లోని 24 పరగణాలనుండి జల్ పాయ్ గురి ప్రాంతంనుండి బెరుబరి తుకేర్‌గామ్ మున్నగు ప్రదేశాల పాకిస్థాన్‌కు మార్చ దలవడం గూర్చి భారత ప్రభుత్వపు ఇట్టి చర్య ఏమాత్రం న్యాయ సమ్మతం కాదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేసినది.

గూడూరు సెరామిక్ ఫ్యాక్టరీ

హైద్రాబాద్, జనవరి 2

గూడూర్ సెరామిక్ ఫ్యాక్టరీ తాత్కాలికవర్క్స్ సూపరింటెండెంట్ బిహెచ్-వి-కె-రాజు సెరామిక్ నిపుణునిగా నియమింపబడినారు.

శ్రీహయగ్రీవ విద్యాపీఠ వార్షికోత్సవము

రామానందలహరి ఆవిష్కరణ

రేపల్లె, జన 2

శ్రీహయగ్రీవ విద్యాపీఠ వార్షికోత్సవం శ్రీ స్వామి శివశంకరుల అధ్యక్షతన డిసెంబరు 28 న జరిగింది. "కవిసమ్రాట్" శ్రీ నోరి నరసింహశాస్త్రి సభను ప్రారంభించారు. శ్రీమాన్ నారాయణం రామానుజాచార్యులు యోగ్యతాపత్రి వితరణ చేశారు.

సభను ప్రారంభిస్తూ "కవిసమ్రాట్" శ్రీ నోరి నరసింహశాస్త్రి "శ్రీహయగ్రీవుడు సర్వవిద్యా స్వరూపుడు. పాఠశాలకు దైవాంకితంగా నామకరణం చేసి పవిత్ర హృదయంతో సంస్కృత భాషా సేవచెయ్యటం మన ప్రాచీన సాంప్రదాయాన్ని మనమే గౌరవించుకొన్నట్లవుతుందన్నారు.

ఈపీఠమునుండి ఆంధ్ర యూనివర్సిటీ ఎంట్రెన్సు పరీక్షకు వెళ్ళిన విద్యార్థులును, భారతీయ విద్యాభవనము వారి సరళ సంస్కృత పరీక్షలకును వెళ్ళిన వారందరు నూటికిమారు మంది ఉత్తీర్ణులయ్యారు.

శ్రీకాండూరి సీతారామయ్య శ్రీమాన్ కోగంటి సీతారామాచార్యులు కూడా ప్రసంగించారు.

స్వామి శివశంకరులు కవిశేఖరులు శ్రీమాన్ రామానుజాచార్యులు సంస్కృతంలో రచించిన రామానందలహరిని ఆవిష్కరిస్తూ లహరి శబ్దవిశేషాన్ని ఉద్ఘాటించారు. రచన చాలా పాక మధురమై భక్తిభరితమై సాగిందనీ విశేషించి వీరికి వసంత తిలావృత్తము స్వాధీనమైనట్లు స్పష్టమగుచున్నది" అని గ్రంథ ప్రశస్తి నుగ్గడించారు.

శ్రీమాన్ కోగంటి సీతారామాచార్యులు ఆంధ్రీకరించిన రామానందలహరి నుండి కొన్ని పద్యములు చదివారు.

శ్రీ తటవర్తి రామమోహనరావు విద్యాపీఠమును ప్రశంసించి కొన్ని సంస్కృత గ్రంథములను సమర్పించి కొంత నిధానము బహూకరించారు. (పి-వి)

నాగార్జున సాగర్ డామ్ వద్ద విమానాశ్రయం

నిర్మాణం వచ్చేనెలవరకుపూర్తి

హైద్రాబాద్, జనవరి 2

నాగార్జున సాగర్ ప్రాజెక్టువద్ద నిర్మించబడుచున్న విమానస్థావరం వచ్చే నెలవరకు పూర్తికాగలదని భావింప బడుచున్నది. దీనికై చేయబడుచున్న ఖర్చు రు. 4 22 లక్షలు, ఈ విమానాశ్రయంవద్ద డకోటాలు ఇతర రకముల విమానాలు దిగవచ్చును.

దుబ్బూరులో బహిరంగ సభ

గుంటూరు, జనవరి 2

గుంటూరుతాలూకా దుబ్బూరులో డిసెంబరు 28 వ తేదీ రాత్రి 8 గంటలకు గ్రామ యువజన సంఘం ఆధ్వర్యాన, తాలూకా యువజన సంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ ఎ. సుబ్బారెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది- సభకు స్త్రీలు, పురుషులు వెయ్యిమందికి పైగా హాజరైనారు.

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణగారు యువజనోద్యమకర్తవ్యాలు, జాతీయపునర్నిర్మాణ కార్యక్రమంలో యువజనుల పాత్ర, సాంఘిక దేవలక్షణాల నిర్మూలనావశ్యకతలపై మాట్లాడారు.

అనంతరం గ్రామ ప్రజానాట్యమండలివారిచే "కూలి" అను నాటకము ప్రదర్శించబడింది.

ఆంధ్ర నాటక కళా పరిషత్తు ప్రత్యేక మహాసభలు

హైద్రాబాదులో

ఫిబ్రవరి 4, 5, 6, 7 తేదీలలో

గుడివాడ, జనవరి 2

ఆంధ్ర నాటక కళాపరిషత్తు 20 వ వార్షిక మహాసభలు గుడివాడలో గత జూన్ 2, 3, 4, 5 తేదీలలో నేరిగినవి. ప్రస్తుతము హైద్రాబాదులో జరుగుచున్న సంగీత నృత్య నాటక మహోత్సవముల సందర్భమున ఫిబ్రవరి 4, 5, 6, 7 తేదీలలో పరిషత్తు మహాసభలు జరుపవలసినదని ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక ఎకాడమి ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘ ప్రముఖులతో ఏర్పడిన కార్యనిర్వాహక వర్గము పంపిన ఆహ్వానాన్ని పరిషత్ కార్యవర్గము డిశంబరు 14, 29 తేదీలలో గుడివాడ, విజయవాడలలో సమావేశములు జరుపి అంగీకరించినది.

ఈ ప్రత్యేక మహాసభలలో జరుగు నాటికా, నాటక ప్రదర్శనముల పోటీలలో పాల్గొన దలచి, హైద్రాబాదులోని ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘము వారి కార్యాలయమునకు డిసెంబరు 25 లోపుగా చేరునట్లు పంపబడిన దరఖాస్తులు మాత్రమే పరిశీలింప బడుతాయి. ఈసారి ప్రతి వార్షిక మహాసభలయందును పోటీలలో విజేతలకివ్వబడుచున్న రోలింగుపర్యవెంటుషీల్డులు కప్పులు మొదలగు బహుమతులు ఇవ్వబడవు.

—...

కీ॥ తవృద్ధ కాల్వ రాజయ్యగారి మరణం

దుబ్బాక, జనవరి 2

సిద్దిపేట తాలూకాలోని దుబ్బాక గ్రామస్థులు నీలకంఠ (దేశేత) పెద్ద మనిషి, నీలకంఠ సంఘం అధ్యక్షులు అయిన కాల్వ రాజయ్య 101 సంవత్సరాల వయస్సులో తేది డిసెంబరు 27న స్వర్గస్థులైనారు. నీలకంఠ సంఘంవారు సమావేశమై తమ సంతాపమును తెలుపుచూ, వారి ఆత్మ శాంతికొరకై భగవంతునితో కోరుచు, వారికుటుంబమునకు సానుభూతిచూపుచూ తీర్మానించినారు.

ప్రకటన

ఇందుమూలమున ఈశ్వరిబాయి వల్దు చెరుకు రాములు, పద్మశాలీలు, మహరాజ్ గంజ్ వారికి తెలియజేయునది ఏమనగా, నీవు 28-12-58 తేదీన గోలకొండ పత్రికలో ఇచ్చిన తప్పుడు ప్రకటనకు జవాబుగా నీ కేసు పూనా కోర్టులో ఇంక తీర్మానము జరుగ వలసి యున్నందున, ఇప్పట్లో నీవు పునర్వివాహము చేసుకున్న యెడల నీవు, నీతండ్రి మరియు నిన్ను పెండ్లి ఆడే వ్యక్తి ప్రభుత్వ శాసనోల్లంఘనకు బాధ్యులగుదురు.

ఇట్లు

సీతారాందాసు

వల్దు లక్ష్మీనారాయణ

ఆసఫ్‌నగరము, హైద్రాబాద్.

టెండరు నోటీసు

ఇందుమూలముగా అందరు ఫారెస్టు కంట్రాక్టర్లకు తెలియ జేయడమేమనగా, నల్లగొండ జిల్లా, మిరియాలగూడ తాలూకా, మలకలచెర్ల రిజర్వు ఫారెస్టు బ్లాకులో 248) యకరములలోని అడవికొట్టి తీసుకొని పోవుటకు సీల్డు టెండర్లు యీ క్రింద సంతకము చేసిన వారి చిరునామాకు 16-1-59వ తేదీ సాయంత్రము నాలుగు గంటలకు చేరునట్లుగా దాఖలు చేసుకొనవలయును. సదరు టెండర్లు యీ దిగువ షరతులకులోబడి వుండును.

(1) పైనుదహరించిన రిజర్వు బ్లాకులోని భాల్నేవల్లి సరిహద్దుకు వుత్తరపు భాగమున 1000 యకరముల విస్తీర్ణములోని అడవికి టెండరు మంజూరుఅయిన నెలరోజులలోగా, మిగిలిన విస్తీర్ణమును ఆరునెలల లోగా కొట్టి శాఖీ చేయవలయును.

(2) టెండరుతోపాటు నూరురూపాయిలు ధరావతు చెల్లించవలయును, లేని యడల టెండరు రిజిష్టరు చేసుకొనబడదు.

(3) మంజూరు చేయబడిన టెండరు మొత్తములో నూటికి 25రూపాయల చొప్పున టెండరు మంజూరుచేయబడిన వెంటనే చెల్లించవలయును. మిగతా సొమ్మును నాలుగు సమాన నెలవాయిదాలలో చెల్లించవలయును

(4) 16-1-59 తేది సాయంత్రము 4-30 గంటలకు వచ్చిన టెండర్లను దరఖాస్తుదారుల సమక్షములో నాగార్జునసాగర్ స్పెషల్ కలెక్టరుగారిచే తెరువబడును. తక్షణమే టెండర్ల తన్నియ చేయబడును.

(5) అడవిలోని కట్టెలను-బొగ్గును తోలుకొని పోవుటకుగాను కావలసిన పర్మిట్లను ఫారెస్టు డిపార్టుమెంటువారిచే యివ్వించబడును.

మహమదు ఇబ్రాహీమ్ అలీఖాను,

డిప్యూటీ కలెక్టరు, ల్యాండు అక్విజిషన్,

నబుమర్ నెం 1 ఏరియా, నాగార్జునసాగరు

ప్రాజెక్టు, డ్యాము సైట్. విజయపురి, నార్త్.

టెండరు నోటీసు

పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు- ఆంధ్ర ప్రదేశ్

1. ఈ దిగువ ఉదహరించిన పనులకు గాను సీలు వేసిన టెండర్లు శ్రీ నాగార్జున సాగర్ కుడి కాలువ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు వారిచే- హిల్ కాలనీ- విజయపురి నార్తు- వారి ఆఫీసునందు ది 16-1-59 సాయంత్రము 4 గంటల వరకు తీసుకొనబడును.

వరుస నెం.	పని పేరు	ఎర్నెస్టు మరి డిపాజిటు	సెక్యూరిటీ డిపాజిటు	కాలపరిమితి
1.	నాగార్జునసాగర్ కుడికాలువ 0/7+1862 చైనుల నుండి 0/7+2242 వరకు	12500	12500	12 నెలలు
2.	డిటో 0/7+2243 చైనుల నుండి 0/7+8276 వరకు	12250	12250	12 నెలలు

2. టెండరు ఫారముల ఖరీదు సేల్స్ బాకుతో సహా రూ. 8.16 ఎనిమిది రూపాయల పదునారు నయా పైసలు.
3. టెండరు ఫారములకు దరఖాస్తు ది 9-1-59 లోపుగా పంపవలయును.
4. టెండరు ఫారములు ది 10-1-59 తరువాత ఇవ్వబడును.
5. కంట్రాక్టు ఫారము- లంప్‌సం.
6. టెండరు ఫారముల ఖరీదు శ్రీ పే అండ్ అకౌంట్సు ఆఫీసరు నెం. 3 విజయపురి నార్తు వారి పేర చెల్లించి సదరు డ్రాఫ్టు టెండరు ఫారముల ధరఖాస్తులతో పంపవలయును.

సం. ఎం. ఎ. రహమాన్.

సూపరింటెండింగు ఇంజనీరు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

టెండరు గడువు పొడిగింపు

హిల్ ఫోర్టు స్థలంవద్ద శాసనసభ్యులకు గ్రౌండ్ ఫ్లోరులో, మొదటి ఫ్లోర్‌లో హాస్టల్ తరహా బ్యాచిలర్ క్వార్టర్లు నిర్మించే పనికి టెండర్ స్వీకరించు తుదిగడువు 10-1-59 సా 3-30 గం. వరకు పొడిగింపబడింది టెండర్లు అదేరోజు సా. 4 గం. లకు తెరువబడును. టెండరు ఫారములు వగైరా 28-12-58 నుండి 7-1-59 వరకు యీ రెండు రోజులుకూడా- విక్రయించ బడగలవు. యితర వివరములన్నీ లోగడ ప్రకటించినట్టివే.

సం. కె. రామస్వామి

28-12-58 సూపరింటెండింగ్ ఇంజనీరు, పి డబ్ల్యు. డి.

రెడ్ హిల్స్ హెడ్ క్వార్టర్స్ సర్కిల్, హైద్రాబాద్-ద-

రీజనల్ రీసర్చి లేబొరేటరి

(కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ & ఇండస్ట్రియల్ రీసర్చి)

తేది: 29-12-1958.

ప్రకటన

మెట్రిక్ పద్ధతిలో కోల్‌సైట్ రేట్లు

1959 జనవరి 1 వ తేదీనుండి, ఆంధ్ర ప్రదేశ్ మార్కెట్లలో అమలు జరుపబడిన మెట్రిక్ వద్దతి తూనికల ప్రకారము కొత్త తూనికలు ప్రవేశపెట్టుటలో దిగువ పేర్కొనబడిన తూనికలు గలవని తెలియజేయనైనది.

(1) టోకు డిపోదారులు మరియు టోకు కొనుగోలు దారులకు: మెట్రిక్ టన్ (1000 కిలోగ్రామ్‌కు రు. 124.00 వారి ప్రదేశము వద్ద)

(2) టోకు డిపోదారులు మరియు టోకు కొనుగోలు దారులకు: 500 కిలోగ్రామ్‌కు రు. 621-00 వారి ప్రదేశము వద్ద)

(3) డిపోవద్ద చిల్లర కొనుగోలు దారులకు: 50 కిలోగ్రామ్‌కు రు. 6.83 న. పై. 25 కిలోగ్రామ్ సంచి రు. 3-49 న. పై.

(మూడు రూపాయల నలుబది మూడు నయా పైసలు)

లేక రూపాయికి: 7.30 కిలోగ్రామ్సు

లేక 7.300 గ్రామ్సు

(సం) ఎస్. హుసేన్ జహీర్

డైరెక్టర్,

రీజనల్ రీసర్చి లేబొరేటరి

అవకాశము జారవిడువకండి!

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

(1959 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు)

సమయములో మాత్రమే తగ్గింపు ధరలు వుండును.

* * * * * *

భారత దేశములో పర్యటించిన ఎన్. ఎ. బుల్గానిన్ మరియు ఎన్. ఎ. కృశ్చేవ్ (అందమైన పటములు)

అసలు ధర : రు. 2-25.

తగ్గింపు ధర : రు. 0-50.

ప్రఖ్యాత సోవియట్ ఆర్టిస్టు గెరాసిమాచే ఇండియన్ స్కెచెస్.

అసలు ధర : రు. 2-25.

తగ్గింపు ధర : 1-25.

స్టాలిన్ సెలెక్టెడ్ వర్క్స్ (13) వాల్యుమ్స్‌లో)

అసలు ధర : రు. 18-00.

తగ్గింపు ధర : రు 8-00.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనములో

(నాగార్జునసాగర్ గేటువద్ద)

మా స్టాల్‌ను దర్శించండి:

పీపుల్స్ బుక్ హౌస్

నెహ్రూరోడ్, మురళీధర్ బాగ్ యెదుట

(హైద్రాబాదు ఆం. ప్ర.)

(Publicity Arts)

సాగర్ హైద్రాబాద్. (Trupix)

రాజేశ్వర్ సికింద్రాబాద్. నేడు 3 ఆటలు, 2-30, 6-00 మరియు 9-30 గం.

మార్కండేయ వరంగల్. --(ఫ్రియా రిలీజ్.)

Edited Printedand Published by N. NarothamReddy M A for the Golkonda Publication Ltd at the Golkonda Press Hyderabad A P.